ప్రజాశక్తి

సోమవారం 6 మే 2024 8 పేజీలు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

కోవూరులో ఎప్పుడూ ఉత్కంఠ ఫలితాలే..!

- 7సార్లు టిడిపి, 6 సార్లు కాంగ్రెస్, 4సార్లు కమ్యూనిస్టులు
- 1952-2024 ఎన్నికల రివ్యూ

నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి

పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి

నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి

కోవూరు ఓటర్లు ఎప్పుడు వినూత్న ఫలితాలే ఇచ్చారు 1952 నుంచి జరిగిన ఎన్నికల్లో నాలుగు సార్లు కమ్యూనిస్టులు విజయం సాధించారు. ఏడుసార్లు టిడిపి, ఆరు సార్లు కాంగ్రెస్ అభ్యర్థులు ఇక్కడ నుంచి గెలుపొందారు. టిడిపి ఏర్పాటు నుంచి నల్లపరెడ్లకు ఇది కీలకమైన నియోజకవర్గంగా మారింది. కోవూరు నియోజకవర్గంపై కమ్యూనిస్టులు ప్రభావం చాలానే ఉంది. 1952 నుంచి 1962 వరకు పదేళ్లపాటు కమ్యూనిస్టులు కోవూరులో ప్రాతినిత్యం వహించారు. నేడు జరుగుతోన్న ఎన్నికల్లో టిడిపి, వైసిపి అభ్యర్థులు నువ్వా నేనా అన్నట్లు పోటీ పడుతున్నారు.

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

కోవూరు నియోజవర్గం విభిన్నమైన నది. ఇప్పటి వరకు జరిగిన ఎన్నికల్లో కమ్యూనిస్టులు, కాంగ్రెస్, టిడిపి, వైసిపి అభ్యర్థులకు అవకాశం ఇచ్చారు. ఇక్కడ ఓటర్లు తెలివైనవారుగా పేరుంది. 1952లో ఇక్కడ ఎన్నికల జరిగినప్పుడు ఉమ్మడి కమ్యూనిస్టు నేత బసవారెడ్డి శంకరయ్య (సిపిఐ) కాంగ్రెస్ అభ్యర్థి బి.శేషురెడ్డిపై భారీ విజ యంసాధించారు. 16,151 ఓట్లు భారీ మెజార్టీతో కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థి విజయం సాదించారు. 1955లో ద్విసభ్య ఎన్నికలు జరిగాయి. అందులో స్వర్ణ వేమయ్య (సిపిఐ) కాంగ్రెస్ అభ్యర్థి కె.చిన్నయ్యపై 3759 ఓట్లతో విజయం సాధించారు. మరో అభ్యర్థి బి.శంకయ్య (సిపిఐ) కాంగ్రెస్ అభ్యర్థి పి.శ్రీదేవమ్మ పై 6780 ఓట్లతో విజయం సాధించారు. 1962లో ఈ నియోజక వర్గం ఎస్‌పిలకు కేటాయించారు. ఆ ఎన్నికల్లో స్వర్ణ వేమయ్య (సిపిఐ) కాంగ్రెస్ అభ్యర్థి ఎం. నందర్ పై 6191 ఓట్లతో ఘన విజయం సాధించారు. 1967లో వేమారెడ్డి వెంకురెడ్డి (కాంగ్రెస్) అభ్యర్థి సిపిఎం అభ్యర్థి జొన్న కోటయ్యపై విజయం సాధించారు. 1972లో ఎన్నికల్లో పెళ్లకూరు రామచంద్రా రెడ్డి (కాంగ్రెస్) సిపిఐ అభ్యర్థి రామచంద్రా రెడ్డిపై గెలిచారు. 1978 లో జరిగిన ఎన్నికల్లో పెళ్లకూరు రామచంద్రా రెడ్డి (కాంగ్రెస్) సిపిఎం అభ్యర్థి జక్కా వెంకయ్యపై గెలిచారు. 1983లో తెలుగుదేశంపార్టీ కొత్తగా ఏర్పాటు చేశారు. అందులో నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి (టిడిపి) సిపిఎం అభ్యర్థి జక్కా వెంకయ్యపై విజయం సాధించారు. అప్పటి నుంచి టిడిపి ఈ నియో జకవర్గంలో పాగా వేసింది. 1985లో జరిగిన ఎన్నికల్లో నల్లపరెడ్డి శ్రీనివాసురెడ్డి (టిడిపి) కాంగ్రెస్ అభ్యర్థి చేవూరు దేవకుమార్‌రెడ్డిపై గెలిచారు. 1989లో జరిగిన ఎన్నికల్లో నల్లప రెడ్డి శ్రీనివాసులురెడ్డి ఎన్‌టి రామారావుతో విభేదించారు. కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేశారు. టిడిపి తరపున పోటీచేసిన బెజవాడ పాపిరెడ్డిపై విజయం సాధించారు. 1993లో నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మృతిచెందారు. అప్పుడు జరిగిన ఉపఎన్నికల్లో మూడు పార్టీలు పోటీపడ్డాయి. శ్రీనివాసులు రెడ్డి కుమారుడు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి రాజకీయాల్లోకి వచ్చారు. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి పెళ్లకూరు రామచంద్రారెడ్డిపై విజయం సాధించారు. సిపిఎం తరపున

2లో

బాబు..జగన్..పవన్..బిజెపి తొత్తులు..!

..మీ బిడ్డల జీవితాలు నాశనం అవుతున్నాయి.
..ఇండియా బ్లాక్ అభ్యర్థులను గెలిపించండి
..కోవూరు సభలో పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

టిడిపి అధినేత చంద్రబాబునాయుడు, వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ బిజెపి పార్టీకి తొత్తులని ఆపార్టీలకు ఓటేస్తే బిజెపికి వేసినట్లేనని పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఆదివారం నెల్లూరు జిల్లా కోవూరు పట్టణంలోని బజార్ సెంటర్‌లో కాంగ్రెస్ న్యాయ యాత్ర కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆమె మాట్లాడారు, చంద్ర్రబాబు నాయుడు రాష్ట్ర విభజన తరువాత చేసేందేమి లేదన్నారు. అమరావతిని భ్రమరావతి చేశారన్నారు. ఒక్క పర్మినెంట్ బిల్డింగ్ కూడా పూర్తి చేయలేదన్నారు. జగన్‌మోహన్‌రెడ్డికి ఒక్క రాజధాని కాకుండా మూడు రాజధానులు చేస్తామన్నారు. ఒక్క రాజధాని కూడా ఎందుకు కట్టలేకపోయారో చెప్పాలని డిమాండ్ చేశారు. జగన్‌మోహన్‌రెడ్డి పోలవరం, ప్రత్యేక హోదా సాధించడంలో విఫలమయ్యారన్నారు. రాష్ట్రంలో పట్టుమని పది పరిశ్రమలు రాలేదని, పరిస్థితి ఇలాగే ఉంటే బిడ్డల పరిస్థితి ఏమిటనన్నారు. చదువుకున్న బిడ్డలు ఉ

2ల

రోడ్‌షోలో అభివాదం చేస్తున్న వైఎస్ షర్మిల

ఫెసిలిటేషన్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు

ప్రజాశక్తి-కందుకూరు

భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పోలింగ్ విధులు కేటాయించబడిన ప్రభుత్వ ఉద్యోగులందరూ పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరినారాయణన్ పిలుపునిచ్చారు.ఆదివారం కందుకూరులోని జిల్లా పరిషత్ బాలికల హైస్కూలులో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌ను కందుకూరు రిటర్నింగ్ అధికారి , సబ్ కలెక్టర్ విద్యాధరితో కలిసి కలెక్టర్ హరినారాయణన్ పరిశీలించారు. ఓటింగ్ సరళిని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 8 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో పోలింగ్ విధులకు హాజరయ్యే ప్రతిఒక్క ఉద్యోగి తమకు కేటాయించిన

2లో

కష్టజీవుల హక్కుల కోసం పోరాడేది 'సిపిఎం'

ప్రజాశక్తి-నెల్లూరు

దేశ స్వాతంత్రం కోసం.. కష్టజీవుల హక్కుల కోసం పోరాటం చేసి ఏకైక పార్టీ సిపిఎం అని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు మిరియం వెంకటేశ్వర్లు అన్నారు. మిగిలిన పార్టీలు అన్ని వస్తున్నాయి..పోతున్నాయన్నారు. ఆదివారం నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని నవాబుపేట, నజీర్‌తోట, నగరంలో దోమల బెడద నుంచి మంచినీటి, కార్మికుల, ఉద్యోగుల, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంతో పోరాటం చేసేది కమ్యూనిస్టులు మాత్రమే అని సగర్వంగా చెప్పుకోవచ్చున్నారు. ఓటు అడిగే హక్కు సిపిఎంకు మాత్రమే ఉందన్నారు. నగర నియోజకవర్గ అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తున్న మూలం రమేష్

ప్రచారంలో మూలం రమేష్

గడిచిన 30 సంవత్సరాలుగా తన జీవితాన్ని సైతం పక్కన పెట్టి నగరంలోని ప్రతి ప్రజాసమస్యపై నిర్వహించిన ఉద్యమాలు, పోరాటాల్లో పాత్ర ఉందన్నారు. కౌన్సిలర్‌గా చేసిన అనుభవం ఉందన్నారు. కౌన్సిల్ సమావేశంలో ప్రజాసమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించడంలో దిట్ట అన్నారు. ఈ నేపథ్యంలో ఓటర్లు తమ పవిత్రమైన ఓటును మూలం

2లో

అసత్య ఆరోపణలు మానుకోవాలి

8లో

పోస్టల్ బ్యాలెట్ ఓటును వినియోగించు కోవాలి

8లో

ఓటింగ్ శాతం పెంచడమే లక్ష్యం

7లో

పోలింగ్ కేంద్రాల్లో ఎస్‌పి తనిఖీ

ప్రజాశక్తి-నెల్లూరు

నగర నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను ఆదివారం ఎస్‌పి కె.ఆరీఫ్ హఫీజ్ ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఎన్నికల సమయం సమీపిస్తున్న తరుణంలో నగరంలోని డికెడబ్ల్యూ, వి.ఆర్ కళాశాలల్లోని పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాలు సందర్శించి పోలింగ్ జరుగుతున్న విధానాన్ని ఆయన పరిశీలించారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణ కొరకు సమస్యాత్మక పోలింగు కేంద్రాలను సందర్శించి, చేపట్టాల్సిన

మాట్లాడుతున్న ఎస్‌పి

భద్రత ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద బారికేడ్ల ఏర్పాటు, ఓటర్ల రాకపోకలపై

2ల

రూరల్ వైసిపికి మరో షాక్

ప్రజాశక్తి-నెల్లూరు

రూరల్ నియోజకవర్గంలో వైసిపికి ప్రతి నిత్యం షాక్‌ల మీద షాక్ లు తగులుతున్నాయి. అత్యంత వ్యూహాత్మక ఎత్తుగడలతో కోటంరెడ్డి సోదరులు వైసిపిని పూర్తిగా ఖాళీ చేయించే పనిలో నిమగ్నమయ్యారు. గతంలో ఎన్ ఎస్‌యుఐలో సుదీర్ఘకాలం పనిచేసిన జివి ప్రసాద్ వైసిపిలో చేరి ఇప్పటి వరకు వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధిగా వ్యవహరించారు. ఆదివారం జివి ప్రసాద్ ఆ పార్టీని వీడి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సోదరులు, డిప్యూటి మేయర్ రూప్‌కుమార్ యాదవ్‌ల సమక్షంలో టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ టిడిపిలో చేరిన

2లో

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-నెల్లూరు

రూరల్ నియోజకవర్గ పరిధిలోని 25వ డివిజన్, బుజబుజ నెల్లూరు కు చెందిన రమేష్ వారి మిత్రబృందం ఆదివారం రూరల్ టిడిపి కార్యాలయంలో, రూరల్ తెలుగుదేశం ఎంఎల్ఎ అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. కార్యకర్తలకు పార్టీ కండువా కప్పి టిడిపిలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బద్దెపూడి నరసింహ గిరి, టీడీపీ నాయకులు పిగిలం నరేష్, బైనబోయిన శేషు యాదవ్, హరి నాయుడు, నగళ్ల రాము, పిగిలం సుబ్బయ్య, బ్రహ్మారెడ్డి, కరిముల్లా, దొడ్డక రమేష్, రాజా, జయరామ రాజు, అశోక్, షబ్బీర్, మహేంద్ర, దూడల వెంకయ్య, దూడల వెంకట నరసయ్య, రసూల్, మాబాషా, చంద్రమోహన్, నాగూర్ బి, ఇంద్రసేనమ్మ, లక్ష్మమ్మ తదితరులు

2లో

బాబు,జగన్, పవన్ బిజెపికి తొత్తులు

మొదటిపేజీ తరువాయి

పది వేల రూపాయలకు పనులు చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ఇది ఇలాగే కొనసాగితే ఏపి నుంచి ఇతర రాష్ట్రాలకు వలస వెళుతున్నారన్నారు. జగన్ మోహన్‌రెడ్డి పాలనలో ఎవరు బాగుపడ్డారని ప్రశ్నించారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రైతులను తమ బిడ్డలుగా చూసుకున్నారని తెలిపారు. జగన్‌మోహన్‌రెడ్డి వల్ల రైతులకు నష్టపరిహారం లేదని, పంట నష్టపోతే పరిహారం లేదన్నారు. తనను గెలిపిస్తే రైతులకు మద్దతు ధర కోసం మూడు వేల కోట్లతో నిధి ఏర్పాటు చేస్తామన్నారు. ఒక్క ఏడాదైనా రైతుల కోసం నగదు ఖర్చుచేశారా అన్నారు. నాలుగు వేల కోట్లతో పంట నష్టపోతే రైతులకు ఒక్క రూపాయి ఇవ్వలేదన్నారు . ఇలాంటి వ్యక్తులు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయాలు సాధిస్తారా అన్నారు. ఐదేళ్ల క్రితం ఊరూరు తిరిగి జాబ్ క్యాలండర్ ప్రతి సంక్రాంతికి విడుదల చేస్తామని చెప్పారన్నారు. ఒక్క సంక్రాంతికైనా క్యాలండర్ విడుదల చేశారా అన్నారు. గత ఎన్నికలకు ముందు 2.25 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, ఆరు నెలల్లో భర్తీ చేస్తామని, ఐదు సంవత్సరాలు గడిచిపోయినా ఇప్పటికి వరకు ఏం చేశారని ప్రశ్నించారు. ఐదేళ్లు గుడ్డి గుర్రానికి జగన్‌మోహన్‌రెడ్డి పళ్ళు తోమారా అన్నారు.వీళ్లకు ఎందుకు ఓటు వేయాలన్నారు. గత ఎన్నికల సమయంలో 23 వేల టీచర్ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని చెప్పిన జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పటికీ ఒక్క ఉద్యోగం భర్తీ చేయలేదని విమర్శిం చారు. ఇప్పుడు ఎన్నికలు వస్తున్నాయని కాబట్టి ఒక దగా డిఎస్‌సి ఇచ్చా రన్నారు. ఐదేళ్లు జగన్‌మోహన్‌రెడ్డి నిద్రపోతున్నారా అన్నారు. పూర్తి మద్యపాన నిషేధం చేస్తానని, లేదంటే ఓట్లు అడగనన్నారు. ఇప్పుడు ఎక్కడైనా మద్యపాన నిషేధం జరిగిందా అన్నారు. మద్యం నిలుపు దల కాకుండా కొత్త బ్రాండ్లతో పేదవారి చావులకు కారణం అవుతున్నా రన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని మందు ఎపిలో అమ్ముతున్నారన్నారు. బూంబూం, క్యాపిటల్, ప్రెసిటెండ్‌మెడల్ అంటూ కొత్త కొత్త మందు అమ్ము తున్నారన్నారు. రాష్ట్రంలో 25 శాతం మంది మద్యం బాబులు ఇతర రాష్ట్రాలతో పోల్చు కుంటే చనిపోతున్నారన్నారు. మద్యం మాఫి యాలా తయారైందన్నారు. రాష్ట్రంలో దోపిడీ జరుగుతుందన్నారు. లిక్కర్, శాండ్, ఇసుక మాఫియా వైసిపి ఎంపి, ఎంఎల్‌ఎలు దోపిడీ చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో శాంత్రి భత్రలు లేవన్నారు. కంటైనర్‌లో మాదక ద్రవ్యాలు వస్తున్నాయన్నారు. బిజెపి పెట్టిన ప్రతి బిల్లునూ వైసిపి బలపరిచిందన్నారు. మణిపూర్‌లో విధ్వంసం జరుగుతున్నా బిజెపికి ఓటు వేస్తున్నారన్నారు. బిజెపి మతపార్టీ అని దానికి బుద్ది చెప్పాలన్నారు. వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి బిజెపిని అందుకే వ్యతిరేకించారన్నారు. అలాంటి బిజెపి జగన్ ఊడిగం చేస్తున్నారని విమర్శించారు. బిజెపి అధికారంలోకి వస్తే దేశం ప్రమాదంలో పడుతుందన్నారు. కాంగ్రెస్‌పార్టీ ఒక్కటి మాత్రమే దేశానికి రక్షణ అన్నారు. బి అంటే బాబు, జె అంటే జగన్, పి అంటే పవన్ అన్నారు. ఒక్క కాంగ్రెస్‌పార్టీ మాత్రమే ప్రత్యేక హోదా కోసం పోరాటం చేస్తామ న్నారు. కాంగ్రెస్ అధికారంలోవస్తే రూ.2 లక్షలు రుణమాఫీ చేస్తామన్నారు. ప్రతి పేద ఇంటికీ రూ.8330 నెలకి అందిస్తా మన్నారు.

రూ.ఐదు లక్షలతో .పేదలకు ఇళ్లు కట్టిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తేనే భవిష్యత్తు ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కె. రాజును, ఇండియా బ్లాక్: అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సభలో నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి కె. రాజు, కోవూరు కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డి, ఉదయగిరి అభ్యర్థి అనిల్‌కుమార్‌రెడ్డి, కందుకూరు అభ్యర్థి గౌస్‌మొహిద్దీన్, ఆత్మకూరు చేవూరు శ్రీధర్‌రెడ్డి, డిసిసి అధ్యక్షులు చేవూరు దేవకుమార్‌రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జొన్నలగడ్డ వెంకమరాజు తదితరులు పాల్గొన్నారు.

కష్టజీవుల హక్కుల కోసం పోరాడేది 'సిపిఎం'

రమేష్ ఎన్నికల గుర్తు సుత్తికొడవలి నక్షత్రంపై వేసి గెలిపించాలని పిలుపు నిచ్చారు. కొన్ని రాజకీయ పార్టీలు ఓటర్లను కులం..మతం పేరుతో, నగదు.. మద్యం పంపిణీ చేస్తూ ప్రలోభాలకు గురిచేసి ఓటు హక్కును అపవిత్రం చేసేందుకు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నాయన్నారు. జిల్లా అభివృద్ధి చెందాలన్నా.. బాగుపడాలన్నా అటువంటి రాజకీయ పార్టీలకు ఓటర్లు తగిన గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దేశంలో, రాష్ట్రంలో మతోన్మాదంతో చెలరేగిపోతున్న బిజెపికి వైసిపి, టిడిపి, జనసేన మద్దతు ఇస్తున్నాయని, వైసిపి, టిడిపి ఓట్లు వేస్తే అవి బిజెపి ఖాతాలోకే వెళ్తాయన్న విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. దేశంలో బిజెపిని ఓడించకపోతే ప్రజలు ఇంటిబయట కూర్చొని మాట్లాడుకొనే హక్కును సైతం కోల్పోతారని, ఆ పార్టీలను విమర్శించినా భౌతిక దాడులకు పాల్పడుతున్న విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. అందుకని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని, ఓటు హక్కును కాపాడుకోవాలని, ఓటును అపవిత్రం కాకుండా పవిత్రంగా ఉండాలంటే నగర అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తున్న సిపిఎం అభ్యర్థి మూలం రమేష్ ఎన్నికల గుర్తు సుత్తికొడవలి నక్షత్రం పై ఓట్లు వేసి, పార్లమెంట్ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కె.రాజు ఎన్నికల గుర్తు హస్తంపై ఓట్లు వేసి గెలిపించాలని పిలుపు నిచ్చారు.

నగర నియోజకవర్గ అసెంబ్లీ స్థానానికి పోటీ చేస్తున్న సిపిఎం అభ్యర్థి మూలం రమేష్ మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీన శాసనసభకు,పార్లమెంట్‌కు ఎన్నికలు జరగబోతున్నాయని, నగర అభివృద్ధి సిపిఎం అనేక పోరాటాలకు శ్రీకారం చుట్టిందని, నిరంతరం ప్రజాసమస్యలపై పనిచేస్తూన్న సిపిఎం అభ్యర్థి అయిన తనను ఈ ఎన్నికల్లో ప్రజలు ఆదరించాలని పిలుపు నిచ్చారు. కేంద్ర ప్రభుత్వం సూచనల మేరకు రాష్ట్రంలో అధికారంలోని వైసిపి ప్రభుత్వం సంస్కరణల పేరుతో దేశంలోని ఏ రాష్ట్రప్రభుత్వం వ్యవహరించని విధంగా ప్రజలపై ఆర్థిక భారాలు మోపిందన్నారు. సంస్కరణలుంటే ప్రజలకు మేలు చేసే విధంగా ఉండాలి కాని ప్రజలపై ఆర్థిక భారాలు మోపే విధంగా ఉండకూడదన్నారు. ఈ సంస్కరణలు అమలు చేయకుండా వ్యతిరేకిస్తూ పోరాటాలు చేసిన నేపథ్యంలో సిపిఎంపై అక్రమ కేసులను ఈ ప్రభుత్వం బనాయించిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలు ప్రయివేటీకరణ చేయకుండా పోరాటం చేసి ప్రభుత్వ చర్యలను వ్యతిరేకించింది సిపిఎం మాత్రమే అన్నారు. కేంద్రంలో అధికారంలోని బిజెపి ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చేందుకు రకరకాల హామీలు చేసి అధికారంలోకి వచ్చిన అనంతరం వాటిని విస్మరించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం చేసిన హామీలు అమలు చేయాలని రాష్ట్రంలో అధికారంలోని వైసిపి ప్రభుత్వం, ప్రతిపక్ష పార్టీలు ప్రశ్నించడంలో విఫలమయ్యాయన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారాన్ని చేజిక్కించుకొనేందుకు బిజెపికి మద్దతు తెలియజేస్తున్నాయన్నారు. ఈ పార్టీలన్నింటికీ ప్రజలు బుద్ది చెప్పాలంటే ఇండియా బ్లాక్ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న సిపిఎం అభ్యర్థి అయిన తన ఎన్నికల గుర్తు సుత్తికొడవలి నక్షత్రంపై ఓట్లు వేసి గెలిపించాలన్నారు. అదే విధంగా జిల్లా ప్రజలకు సుపరిచితులు, సారా వ్యతిరేక ఉద్యమానికి , అక్షరాస్యత ఉద్యమానికి అండగా నిలిచిన అప్పటి కలెక్టర్ కె.రాజు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పార్లమెంట్ స్థానానికి పోటీ చేస్తున్నారన్నారు. ఆయన ఎన్నికల గుర్తు హస్తంపై ఓట్లు వేసి గెలిపించాలని పిలుపు నిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మన్నూరు భాస్కర్, స్థానిక శాఖ సభ్యులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

అదే విధంగా 40వ డివిజన్ పరిధిలోని మూలాపేట ప్రాంతంలో విక్టోరియా గార్డెన్స్, తిరిస్ పేట, అంకమ్మ గుడి, అంకార్ సెంటర, కోనేటి మిట్ట ప్రాంతంలో సిపిఎం శ్రేణులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.కార్యక్రమంలో కొండా ప్రసాద్, ఎన్ .మాలకొండయ్య, ఎస్‌కె ఖలీల్, ఏ. మోహన్, యు.గోపాల్, ఖాదర్ బాషా, నాగూరు .కొండారెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, కార్మికులు తదితరులు పాల్గొన్నారు. 4వ జోన్, 10వ డివిజన్ ప్రాంతంలోని రామ్‌నగర్ ప్రాంతంలో ప్రచారం చేపట్టారు. 6వ జోన్ ఎన్నికల కమిటీ 43వ డివిజన్ ప్రాంతంలోని కామాటి వీధి, కొరడావీధి తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. 15వ డివిజన్ పరిధిలోని దుర్గేష్‌బాబు వీధి, అయ్యప్ప హోటల్ వీధి,

పోలింగ్ కేంద్రాల్లో ఎస్‌పి తనిఖీ

మొదటిపేజీ తరువాయి

పార్కింగ్, ట్రాఫిక్ తదితర విధివిధానాలపై క్షుణ్ణంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. పోలింగ్ రోజున ఆ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో ఓటు హక్కు వినియో గించుకునే వారు తప్పా ఇంకెవ్వరూ ఉండకుండా చూడాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.అంతేకాకుండా వేసవి కాలం కనుక పోలింగ్ కేంద్రాల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలు మౌలిక సదుపాయాల గురించి అన్ని శాఖల అధికారుల సమన్వయంతో తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. గత ఎన్నికల సమయంలో ఈ పోలింగ్ కేంద్రాలలో జరిగిన సంఘటనలపై ఆరా తీసి, తీసుకోవాల్సిన ముందుజాగ్రత్త చర్యలపై పలు సూచనలు చేశారు.ఎవరైనా ఎన్నికల నియమావళిని అతిక్రమించినట్లు సమాచారం తెలిస్తే సి-విజిల్ యాప్ ద్వారా, (లేదా) టోల్ ఫ్రీ నంబర్ 112 లకు లేదా దగ్గరలోని సంబంధిత పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయొచ్చని అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

రూరల్ వైసిపికి మరో షాక్

మొదటిపేజీ తరువాయి

జివి ప్రసాద్‌కు తగిన ప్రాధాన్యత కల్పిస్తామని వారు భరోసా ఇచ్చారు. పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ ఈ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థుల గెలుపునకు పనిచేయాలని కోరారు.

అనంతరం టిడిపిలో చేరిన సందర్భంగా జివి ప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ తాను గత 24 సంవత్సరాలుగా విద్యార్థి దశ నుంచి రాజకీయాల్లో ఉన్నానని వైసిపిలో ఎంత కష్టపడి పనిచేసిన కనీస గుర్తింపు లేదన్నారు. ఇక కొనసాగలేక తెలుగుదేశం పార్టీలో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరానన్నారు.

ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు రూరల్ నుంచి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని భారీ మెజార్టీ తో గెలిపించుకునేందుకు కృషి చేస్తానని తెలిపారు.

టిడిపిలో పలువురు చేరిక

మొదటిపేజీ తరువాయి

పాల్గొన్నారు. రూరల్ నియోజకవర్గ పరిధిలోని 33వ డివిజన్, వెంగళరావు నగర్ కు చెందిన ఆరవ మస్తానయ్య, శ్రీనివాసులు, పట్టాభి వారి మిత్రబందం టిడిపిలో చేరారు. కార్యకర్తలకు పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

పజాశక్తి-కందుకూరు

కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీలోకి అధికార వైసీపీ నుంచి చేరికలు కొనసాగాయి. టిడిపి, జనసేన,బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ దివి శివరాం సమక్షంలో పలు గ్రామాల వారు టిడిపిలో చేరారు.

ఉలవపాడు: మండలం చాకిచర్ల పంచాయతీ చిన్న పట్టపు పాలెం లో ఆదివారం నాడు జువ్వి గుంట ఎలమందయ్య ఆధ్వర్యంలో 50 కుటుంబాల వారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి పార్టీలో చేరారు.పలువురు మాట్లాడారు.

మొదటిపేజీ తరువాయి

కోవూరులో ఎప్పుడూ ఉత్కంఠ ఫలితాలు..!

పోటీచేసిన జక్కా వెంకయ్యకు 18,500 కోట్లు వచ్చాయి. 1994లో జరిగిన ఎన్నికల్లో నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి (టిడిపి) కాంగ్రెస్ అభ్యర్థి చేవూరు దేవకుమార్‌రెడ్డిపై విజయం సాధించారు. 1999లో నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి (టిడిపి) కాంగ్రెస్ అభ్యర్థి జెకెరెడ్డిపై విజయం సాధించారు. 2004లో ఎన్నికల్లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభంజనంలో కాంగ్రెస్‌పార్టీ విజయం సాధించింది. పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి (కాంగ్రెస్) టిడిపి అభ్యర్థి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిపై గెలిచారు. 2009లో జరిగిన ఎన్నికల్లో నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ('టిడిపి) కాంగ్రెస్ అభ్యర్థి పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డిపై విజయం సాధించారు. 2012లో తన పదవికి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి రాజీనామా చేశారు. అప్పుడు జరిగిన ఉప ఎన్నికల్లో నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి (వైసిపి) టిడిపి అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పై గెలిచారు. 2014 ఎన్నికల్లో పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి (టిడిపి) వైఎస్ఆర్‌సి అభ్యర్థి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిపై విజయం సాధించారు. 2019లో జరిగిన ఎన్నికల్లో నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి (వైసిపి) టిడిపి అభ్యర్థి పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డిపై విజయం సాధించారు. కోవూరులో జరిగిన ఎన్నికల్లో నాలుగు సార్లు కమ్యూనిస్టులు విజయం సాధించారు.నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి మూడు సార్లు గెలిచారు. రెండు సార్లు టిడిపి, ఒక్కసారి కాంగ్రెస్ అభ్యర్థిగా విజయం సాధించారు. నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఆరుసార్లు ఇక్కడ నుంచి ఎంఎల్‌ఎగా గెలిచి రికార్డు సృష్టించారు. ప్రస్తుతం ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. ఇక్కడ టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, పోటీలో ఉన్నారు. కోవూరు ఓటర్లు ఎలాంటి తీర్పు ఇస్తారో చూడాలి.

మొదటిపేజీ తరువాయి

ఫెసిలిటేషన్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు

ఫెసిలిటేషన్ సెంటర్‌లో విధిగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. ఈనెల 8వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌కు అవకాశం ఉందని, ఇంకా ఎవరైనా ఎలక్షన్ డ్యూటీ ఆర్డర్ కాపీ ఉండి ఫారం-12 ఇవ్వకుండా వుండి, ఇప్పుడు ఇస్తున్నారని, వారికి కూడా ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవకాశం కల్పించనున్నట్లు చెప్పారు. ఉద్యోగులందరూ ఓటుహక్కును తప్పకుండా వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఇంటి వద్ద ఓటు ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్2024 సార్వత్రిక ఎన్నికల్లో భారత ఎన్నికల సంఘం ప్రవేశపెట్టిన 'ఇంటి వద్ద ఓటు' ప్రక్రియను కలెక్టర్, సబ్ కలెక్టర్ పరిశీలించారు. కందుకూరులో ఓ వృద్ధుడు తన ఇంటిలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. మైక్రో అబ్జర్వర్, పోలింగ్ అధికారుల సమక్షంలో వదుడు తన ఓటుహక్కును వినియోగించుకున్నారు.

వెసిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-కందుకూరు: కందుకూరు పట్టణం లోని 13వ వార్డు నుండి తెలుగుదేశం పార్టీని వీడి 25 కుటుంబాలు కందుకూరు నియోజకవర్గం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ సమక్షంలో లో వైసీపీలో చేరారు. వారిలో గుమ్మడి వెంకట్ రావు, గుమ్మడి భాస్కర్, గుమ్మడి చెంచయ్య, షేక్ షంషీర్ బాబు, కాలేశా, ఎస్కే మహబూబ్ బాషా, షాహిద్, మన్సూర్,షామినా, ఫాతిమా, జరీమా,కరీ మున్నిషా తదితరులున్నారు

ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

ప్రజాశక్తి.వెంకటాచలం: సర్వేపల్లి నియోజకవర్గం లో పోస్టల్ బ్యాలెట్ ఎన్నిక ఆదివారం ప్రశాంతంగా జరిగింది. ఎన్నికల ప్రక్రియలు భాగంగా పోలింగ్ విధులకు హాజరయ్యే ఉద్యోగులకు సంబంధించి పోస్టర్ బ్యాలెట్ ఓటింగ్ ఆదివారం నుండి ప్రారంభమైంది. దీంతో తొలిరోజు ఆదివారం 387 మంది ప్రభుత్వ ఉద్యోగులు తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ రూపంలో వినియోగించుకోనున్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో 1268 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఉన్నాయి. ఈనెల 7 వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కు అవకాశం ఉన్నందున మరింత మంది తమ ఓటు హక్కును వినియోగించుకొని ఉన్నారు.

టిడిపిలో చేరిన వైసిపి సర్పంచ్

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

తోటపల్లిగూడూరు మండలం పాపిరెడ్డిపాలెం సర్పంచ్ కదురు వెంకట సుబ్బయ్య వైసీపీకి టిస్ట్ ఇచ్చారు. ఆదివారం ఆయన సుమారు 150 కుటుంబాలతో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరిపోయారు. ఈ మేరకు సోమిరెడ్డి టీడీపీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. సరిగ్గా ఎన్నికలకు వారం రోజుల ముందు ఈ పరిణామం చోటు చేసుకోవడంతో పాపిరెడ్డిపాలెంలో వైసీపీకి గట్టి షాక్ తగిలినట్టయింది. వెంకట సుబ్బయ్య టీడీపీలో చేరే విషయంలో టీడీపీ సీనియర్ నాయకులు కోడూరు శ్రీనివాసులు రెడ్డి (వరిగొండ చినబాబి రెడ్డి), స్థానిక టీడీపీ నాయకులు చంద్రారెడ్డి, తెలుగు యువత మండల కార్యదర్శి గంగపట్నం సుధీర్ తదితరులు చొరవ తీసుకున్నట్లు తెలిసింది.

ప్రశాంతి రెడ్డి విజయానికి కృషి

ప్రజాశక్తి కోవూరు+ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి విజయాన్ని కోరుతూ ఆదివారం గౌడ సంఘం నాయకులు కొడవలూరు మండల పరిధిలోని పెమ్మారెడ్డిపాళెం గ్రామంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు . గౌడ యువకులతో మాట్లాడారు.ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకుడు దాసరి విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రశాంతి రెడ్డి గెలుపు తథ్యమని చెప్పారు.రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడుని ఎన్నుకంటే అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి వీలవుతుందని చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం వేమిరెడ్డి ప్రశాంతి ని గెలిపించు కోవాల్సిన ఉందన్నారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు బండ్ల బాబయ్య ,దాసరి విజయ్ ,దాసరి శ్రీనివాసులు, బండ్ల మహేష్, మోర్ల రామకృష్ణ,జానా శివయ్య, మడపర్తి ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సోమిరెడ్డి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-వెంకటాచలం

వైసిపి ఐదేళ్ల పాలనలో కాకాణి గోవర్ధన్ చేసిన అవినీతి అక్రమాలకు మే 13 జరిగే ఎన్నికల తర్వాత రాజకీయంగా నరకం అనుభవించడం తప్పదని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు.మండలంలోని అనికేపల్లి, కంటేపల్లి, ఇస్లాంపేట గ్రామాలలో ఆయన ఎన్నికల ప్రచారని నిర్వహించారు. అనంతరం వైసీపీ నుంచి టిడిపిలో పలువురు చేరారు. కార్యక్రమంలో గుమ్మడి రాజు యాదవ్, కుంకాల నాగేంద్రప్రసాద్, బొమ్మి సురేంద్ర, చల్లా రవీంద్ర, గొట్టం బ్రహ్మయ్య, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

కార్మికులందరికీ ప్రమాద బీమా

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

భవన నిర్మాణ కార్మికులందరికి కొండంత భరోసా నారా చంద్రబాబు నాయుడు అందించారని టిడిపి అధికారంలోకి రాగానే కార్మికుల దరికీ ప్రమాద బీమా వర్తించేలా చర్యలు తీసుకుంటారని మాజీ మంత్రి, నెల్లూరు సిటీ టిడిపిఎమ్మెల్యే అభ్యర్థి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. నెల్లూరు నగరం గోమతి నగర్‌లోని నారాయణ క్యాంప్ కార్యాలయంలో... ప్లంబర్ అండ్ ఎలక్ట్రానిక్ అండ్ భవన నిర్మాణ కార్మికుల అసోసియేషన్ ఆత్మీయ సమావేశం ఆదివారం జరిగింది. ఈ ఆత్మీయ సమావేశంలో... టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసు లురెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా...అసోసియేషన్ నాయకులు పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని నారాయణకి అందచేశారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన నారాయణ...మీ సమస్యలన్నింటిని కాబోయే సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానని...వాటన్నింటిని పరిష్కరించేందుకు ఖచ్చితంగా కృషి చేస్తానని వారికి ఆయన హామీ ఇచ్చారు. అనంతరం డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ... తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇల్లు లేని ప్రతీ కార్మికుడుకి పిలిచి మరీ ఇల్లు ఇస్తానని హామీ ఇచ్చారు. నగరంలో కార్మికులు ఆర్థికంగా ఎదిగేందుకు స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్లు ఏర్పాటు చేస్తానన్నారు. గవర్నమెంట్ స్కిల్ డెవలప్ మెంట్

నారాయణను సన్మానిస్తున్న దృశ్యం

సెంటర్లే కాకుండా...నేను, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఇద్దరం కలిసి ప్రైవేట్‌గా మరి కొన్ని స్కిల్ డెవలప్‌మెంట్ ఏర్పాట్లు చేసి...ప్రతీ ఒక్కరికి స్కిల్ డెవలప్ చేసి...వారందరూ ఆర్థికంగా నిలబడేలా కృషి చేస్తామన్నారు. భవన నిర్మాణ కార్మికుల కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చి వారికి అండగా నిలుస్తామన్నారు. ప్లంబర్ అండ్ ఎలక్ట్రానిక్ అండ్ భవన నిర్మాణ కార్మికుల అసోసియేషన్ కోసం కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేస్తానని భరోసా ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ కార్మికులందరికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని చెప్పారు. మే 13న జరిగే ఎన్నికల్లో ప్రజలందరూ సైకిల్ గుర్తుపై ఓటేసి... నన్ను ఎమ్మెల్యేగా, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఎంపీగా ఆశీర్వదించాలని నారాయణ విజ్ఞప్తి చేశారు. అనంతరం కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ నారాయణ అనుకుంటే రాష్ట్రంలో జరగదంటూ ఏమీ ఉండదన్నారు. ఆయన పని తలపెట్టినా...అది 90 శాతం పూర్తి చేస్తామన్న నమ్మకం ఒక్క నారాయణలో ఉందన్నారు. మీరందరూ ఇల్లు కావాలని అడిగారని...ఆయన అధికారంలోకి రాగానే 43 ఇల్లు ఇవ్వడంతో పాటు...మరో 43వేల ఇల్లులు అయినా కట్టి ఇస్తారన్నారు. చంద్రబాబు సీఎం అవ్వగానే... చంద్రన్న భీమాని రూ. 5 లక్షలు...10 లక్షలు చేయబోతున్నారన్నారు. అంత ధైర్యం ఏ నాయకుడు చేయలేరని...అది ఒక్క చంద్రబాబుకే సాధ్యమన్నారు. ఆయన తరువాత...అదే ధైర్యం.. ఇచ్చిన మాటని నిల బెట్టుకునే నాయకుడు మన నారా యణేనని ప్రశంసించారు. కేవలం ఎన్ని కలకు వారం రోజులు మాత్రమే సమయం ఉందని..ప్రజలందరూ ఆలోచించి...సైకిల్ గుర్తుపై ఓటేసి... ప్రజా సేవకులు నారాయణ, వేమిరెడ్డిలను భారీ మెజారిటీతో గెలిపించు కోవాల్సిన అవసరం మన అందరిపై ఉందన్నారు.

విమానాశ్రయం నిర్మించాలన్నదే ధ్యేయం

ప్రజాశక్తి-కావలి

జిల్లాకు కావలిలో అంతర్జాతీయ ప్రమాణాలతో విమానాశ్రయం నిర్మించాలన్నది తన సంకల్పం, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశం అని దాన్ని నిజం చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకుంటానని వైసిపి నెల్లూరు ఎంపి అభ్యర్థి విజయసాయి రెడ్డి అన్నారు. కావలి నియోజకవర్గం దగదర్తి మండలం, శ్రీరాంపురం చుట్టుపక్కల గ్రామాలలో ఆదివారం స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, సహచర రాజ్యసభ సభ్యుడు బీదా మస్తాన్ రావు, మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి ఇతర నేతలతో కలిసి రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా ఈ ప్రాంతంలో విమానాశ్రయం ఏర్పాటు చేయడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఇక్కడ ఇండస్ట్రియల్ హబ్ ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా చర్యలు చేపడతామన్నారు. మండలంలోని 20 గ్రామాల్లో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు రక్షిత మంచినీటి పథకం ఏర్పాటు చేస్తామని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహకారంతో రానున్న రెండేళ్లలో ఈ ప్రాంతంలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పెద్దపుత్తేడు గ్రామం పేరు రికార్డుల్లో అధికారింగా శ్రీరాంపురంగా మార్చేందుకు జీఓ తెచ్చేందుకు కృషి



రోడ్‌షోలో విజయసాయిరెడ్డి ప్రచారం

చేస్తానన్నారు. మరో వారం రోజుల్లో జరిగే ఎన్నికలు పేదల పెత్తందార్లకు మధ్య జరుగుతున్న సంగ్రామంగా అభివర్ణించారు. పేదలు, బడుగు బలహీన వర్గాల వైపు వైసిపి నిలుచుంటే పెత్తందార్లు, బూర్జువాలు వైపు తెలుగుదేశం. జనసేన, బీజేపీ పార్టీల కూటమి కాపుకాస్తోందన్నారు. పేదలకోసం వైసిపి చేస్తున్న ఎన్నికల పోరాటంలో మీరంతా పేదలు, బడుగు బలహీన వర్గాలవైపు ఉంటారని ఆశిస్తున్నానన్నారు. గత 5 సంవత్సరాల్లో జగన్మోహన్ రెడ్డి వివిధ సంక్షేమ పథకాలు అందించడం ద్వారా రాష్ట్రంలో 87 శాతం మంది ఏదొక రూపంలో లబ్ధిపొందారన్నారు. కులం, మతం వర్గాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. భవిష్యత్తులో ఈ పథకాలు కొనసాగాలంటే వైసిపి ఓటు వేసి జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేసుకోవాలని కోరారు. చంద్రబాబు నేడు అనేక హామీలు ఇస్తున్నాడని, గత 14 సంవత్సరాలుగా ఆయన ముఖ్యమంత్రిగా ఇచ్చిన హామీల్లో ఎంతమేరకు నేరవేర్చాడో ఒకసారి గుర్తు చేసుకోవాలని కోరారు. ఇచ్చిన హామీల్లో 99 శాతం నెరవేర్చిన నేత జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ఈ ఎన్నికల్లో వైఎస్సార్సీపీకి మరోసారి ఓటువేసి గెలిపించుకొని రానున్న ఐదేళ్లలో ఎక్కడా రాజీ పడకుండా సంక్షేమం, అభివృద్ధిని సమతుల్యం పాటిస్తూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తామని కోరారు.

స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి రామిరెడ్డి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ కావలిలో కాలు పెట్టిన మొదటి రోజే విజయసాయి రెడ్డి ఇక్కడ దగదర్తి ఎయిర్ పోర్టు త్వరిత గతిన నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారన్నారు. ఆయన్ను గెలిపించుకుంటే కావలి నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు.

రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్ రావు మాట్లాడుతూ ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యే కాబోతున్న రామిరెడ్డి ప్రతాప్ రెడ్డిని ప్రజలంతా దీవించాలన్నారు. విజయసాయి రెడ్డి నెల్లూరు వాసి, పార్లమెంటరీ పార్టీ నేత, ఉత్తమ పార్లమెంటేరియన్ గా అవార్డు స్వీకరించిన ఎంపీ అని అన్నారు. ఆయన్ను నెల్లూరు పార్లమెంటు సభ్యుడిగా పార్టీ తరపున పోటీకి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పంపించడమంటే నెల్లూరుకు జగనన్న ఇస్తున్న ప్రాధాన్యతను అర్థం చేసుకోవచ్చని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీరాంపురం సర్పంచ్ నాగమణి, పాల్గొన్నారు.

ప్రశాంతంగా నీట్ పరీక్షలు

ప్రజాశక్తి-వెంకటాచలం

మండలంలోని ఆదివారం నీట్ పరీక్షలు ప్రశాంతంగా జరిగింది. పరీక్షకు 557 మంది హాజరు కావలసి ఉండగా 535 మంది హాజరయ్యారు. మిగిలిన 22 మంది గైర్హాజరయ్యారు. నీట్ పరీక్షల సందర్భంగా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 5:20 గంటల వరకు పరీక్ష జరిగింది.

అవార్డు అందుకుంటున్న దృశ్యం

కృష్ణపట్నం పోర్టుకు పర్యావరణ ఎక్స్ లెన్స్ అవార్డ్

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

నిన్న అత్యంత ప్రతిష్టాత్మకమైన కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్ (సిఐఐ) అవార్డును దక్కించుకున్న అదాని కృష్ణపట్నం పోర్టు లిమిటెడ్ (ఏకెపిఎల్) నేడు మరో ఎక్స్ లెంట్ ఎన్విరాన్మెంటల్ అవార్డును అందుకొంది. అదాని కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ పోర్ట్ అండ్ హార్బర్స్ సెక్టార్‌లో ఎన్విరాన్‌మెంట్ ఎక్సలెన్స్ కేటగిరీకి సం బంధించి అపెక్స్ ఇండియా గ్రీన్ లీఫ్ అవార్డు 2023 కింద "ప్లాటినం అవార్డు"ను ఆదివారం న్యూఢిల్లీలో డాక్టర్ జ్యోతి గణపతి అందుకున్నారు. గెలుపొందిన పరిశ్ర మ లకు అవార్డులను అందించడానికి న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆదాని కృష్ణపట్నం పోర్ట్ వైస్ ప్రెసిడెంట్ (ఎన్విరాన్మెంట్) డాక్టర్ జ్యోతి గజపతి ఈ అ వార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ కృష్ణప ట్నం పోర్టు తన కార్యకలాపాలలో సుస్థిరతకు ప్రాధాన్యతనిస్తూ పర్యా వరణ అనుకూల ప ద్ధతులను అమలు చేయడంలో అంకితభావంతో పని చేయడం వలన ఈ అవార్డును పొందామన్నారు. అదాని కృష్ణపట్నం పోర్ట్ సిఇఒ జి జె రావు మాట్లా డుతూ పోర్ట్ పర్యావరణ ప్రభావాన్ని తగ్గించడమే కాకుండా కార్పొరేట్ నాయకత్వం, సామాజిక బా ధ్యతను కూడా నియమబద్ధంగా నిర్వహిస్తోందనేందుకు ప్రస్తుతం దక్కించుకొన్న సిఐఐ, పర్యావరణ ఎక్స్‌లెన్స్ అవార్డులే నిదర్శనమని తెలిపారు. ప్రతి కార్యాచరణ, భూమండలం స్థిరమైన, మెరుగైన భవిష్యత్తు కోసం తమ అదానీ గ్రూపు సంస్థల ల క్ష్యాలు అనుగుణంగా ఉంటాయని తెలిపారు. ఈ అవార్డు రావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

అవ్వా తాతల ఉసురు తప్పదు

ప్రజాశక్తి-నెల్లూరు

అవ్వా..తాతాల ఉసురు టిడిపి నాయకులు చంద్రబాబునాయుడికి తగలక తప్పదని మేయర్ స్రవంతి జయవర్ధన్ అన్నారు. ఆదివారం రూరల్ నియోజకవర్గ కాకుపల్లి గ్రామంలోని నందమూరి నగర్ గిరిజన కాలనీ లో స్థానిక వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గడపలో ప్రచారానికి వెళ్లుంటే మాకంటే ముందు ప్రజలు మా ఓటు ఫ్యాన్ గుర్తుకే అంటుంటే చాలా సంతోషంగా ఉంది అన్నారు.ప్రతి గడపలో సంక్షేమ పథకాలు పొందిన వారు ఉన్నారని తెలియచేశారు.ముఖ్యంగా ప్రతి నెలా కోడి కూత కంటే ముందే అవ్వా తాతలకు పెన్షన్లు అందచేసే వాలంటీర్ల సేవలను నిలిపి వేయాలని కుట్రలు చేసిన చంద్రబాబుకు పెన్షన్ల కోసం మండే ఎండలో బారులు తీరిన అవ్వా తాతల ఉసురు తగలక మానదన్నారు.మళ్లీ వాలంటీర్ల సేవలు కొనసాగాలంటే మళ్లీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని సిఎంగా రూరల్ ఎమ్మెల్యేగా ఆదాల ప్రభాకర్ రెడ్డిని,పార్లమెంటు సభ్యుడిగా వేణుంబాక విజయ సాయిరెడ్డిని గెలిపించుకోవాలసిందిగా పిలుపు నిచ్చారు. వైసిపి అభ్యర్థుల గెలుపునకు మే 13న జరిగే ఎన్నికల్లో మీ అమూల్యమైన ఓటు ఫ్యాన్ గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో కాకుపల్లి గ్రామ నాయకులు రామయ్య, శేషు, మధు, నరేష్, వంశీ, పరిమిలా, తదితరులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
శ్రీ వేంకటేశ్వరాయ నమోస్తు వల్లి
సోమవారం 6 మే 2024

హైలెవెల్ కెనాల్ పనులు పూర్తిచేస్తాం..

ప్రజాశక్తి-మర్రిపాడు

సోమశిల హై లెవల్ కెనాల్ పనులను పూర్తి చేస్తామని మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పొంగూరు కండ్రిక, పొంగూరు పల్లిపాడు, కేతిగుంట, పంచాయతీల్లో ఆదివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కండ్రిక గ్రామంలో భూసమస్యలు అధికంగా ఉన్నాయని, ఇప్పటికే కొన్ని పరిష్కరించామని, మిగిలిన భూసమస్యలు ఆరు నెలల్లో పరిష్కరిస్తామన్నారు. గ్రామంలో ఓ పెద్దమనిషి 100 ఎకరాలు భూమి ఆక్రమించి ఉన్నారని ఆ పొలాన్ని భూమిలేని నిరుపేదలకు పంపిణీ చేస్తామన్నారు. గతంలో 5యేళ్ల ఎంఎల్‌ఎగా మరో 5యేళ్ల నియోజకవర్గ ప్రజాప్రతినిధిగా ఉన్న ఆనం రామనారాయణరెడ్డి ఎంతమంది హైలెవల్ కెనాల్ పనులను పూర్తి చేయలేకపోయారని ఆయన సూటిగా ప్రశ్నించారు. మెట్టప్రాంత మండలాలు సస్యశ్యామలంగా ఉండేందుకు 2008లో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డితో మాజీ పార్లమెంట్ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి సోమశిల హై లెవల్ కెనాల్ గురించి మాట్లాడి 2009లో పనులకు శంకుస్థాపన చేశారన్నారు. మేనిఫెస్టోలో స్థితం పెట్టించారని, ఆయన మరణించడంతో పనులు నిలిచిపోయాయని, మళ్లీ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి హయాంలో పనులు వేగం పుంజుకోవడంతో దివంగత మంత్రి రెండవ విడత పనులను కూడా ప్రారంభించారన్నారు. హైలెవల్ కెనాల్ పనుల్లో అభివృద్ధి కోసం రూ.500కోట్లు విలువ చేసే ఆస్తి ఇచ్చామన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆరోగ్యశ్రీ రూ.5లక్షల నుండి రూ.20లక్షల వరకు చేశారన్నారు. ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి డాక్టర్లు ప్రతి ఇంటికి వెళ్లి 7రకాల వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పొంగూరు హైస్కూల్ విద్యార్థులకు 73 కంప్యూటర్లు అందజేశామన్నారు. గ్రామానికి ముఖ్యమంత్రి రూ.36కోట్లు విడుదల చేశారని పేర్కొన్నారు. గతంలో చంద్రబాబునాయుడు రుణమాఫీ, ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి, ఇంటింటి మహిళక్ష్మి లాంటి 600 పథకాలతో ప్రజల ముందుకు వచ్చి ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని, మళ్లీ మేనిఫెస్టోతో ముందుకు వస్తున్న వారికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. 13న జరిగే ఎన్నికల్లో ఎంపి, ఎంఎల్‌ఎ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సుబ్బిరెడ్డి, జెసిఎస్ మండల కన్వీనర్ సిద్ధంరెడ్డి మోహన్‌రెడ్డి, మాజీ కన్వీనర్ శ్రీనివాసులు నాయుడు, నాయకులు మాదాల సుబ్బారావు, మేకపాటి వెంగయ్య, మాదాల నాగేశ్వర్ రావు, శ్రీనివాసులు రెడ్డి, గోవా శ్రీనివాసులు రెడ్డి, పెంచల రెడ్డి, రమురామ్, జిల్లా మైనారిటీసెల్ సెక్రటరీ షేక్ మౌలాలి, గువ్వల వెంగళరెడ్డి, బేరి రామ్మోహన్ రెడ్డి, రామచంద్రారెడ్డి, రామకృష్ణారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి

కానసాగుతున్న చంద్రబాబు పథకం..!

నమ్మశక్యం కాని నిజం..

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుల మధ్య "చచ్చి గడ్డి వేస్తే భగ్గున మండే" పరిస్థితి ఉందన్న విషయం "జగమెరిగిన సత్యం". చంద్రబాబు నాయుడు తన ప్రభుత్వంలో లాంచ్ చేసిన ఓ పథకాన్ని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అమలు అవు తుండడం రాష్ట్ర ప్రజలను ముక్కున వేలేసుకునేలా చేస్తోంది. ప్రభుత్వా లు మారినప్పుడు పథకాల పేర్లు మారిపోతుండడం సర్వసాధారణ మైన అంశం. ఈ విషయంలో వైసీపీ ప్రభుత్వం ఒక్క అడుగు కాదు, ఏకంగా వంద అడుగులు ముందే ఉంటు దని చె ప్పవచ్చు. అందుకు నిలువె త్తు నిదర్శనం వైసీపీ ప్రభు త్వం అధి కారంలోకి వచ్చిన వెంటనే టీడీపీ ప్రభుత్వం నిర్మించిన ప్రజా వేదికను నిట్టనిలువునా కూల్చి వేయ డం. ఈ ఘటన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి తెలు గుదేశం పార్టీ, మాజీ సిఎం చంద్రబాబు నాయుడుపై ఉన్న కక్ష కసి, కోపాన్ని రుజువు చేసింది. అంతవరకూ బా గానే ఉంది.టీడీపీ ప్రభుత్వం తెచ్చిన పథకాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన ప్రభుత్వంలో నేటికీ కొనసాగిస్తుండడం రాష్ట్ర ప్రజలను, మరి ముఖ్యం గా అటు టీడీపీ, ఇటు వైసీపీ కార్డుల ర్లను విస్తుగొలుపు తోంది. జగన్మోహ న్ రెడ్డి ప్ర భుత్వంలో



చంద్రబాబు ఫోటోతో ఫుల్ జర్నలిస్ట్ హెల్త్ కార్డు

నేటికీ అమలవుతున్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబా బు నాయుడు పథకం గు రించి సేక రించిన మేరకు వివరాల్లోకి వెళితే చంద్రబాబు నాయుడు ముఖ్యమం త్రిగా వున్న సమయం (2018) లో ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఇహెచ్ ఎస్), వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్ (డబ్ల్యూజెహెచ్ఎస్), లకు ఎన్టీఆర్ వైద్య సేవ కింద మాజీ సీఎం చంద్ర బాబు నాయుడు జర్నలిస్ట్ హెల్త్ కా ర్డుల

పలుచోట్ల ఎంఆర్‌పిఎస్ ప్రచారం

ప్రజాశక్తి-కావలి : 14వ వార్డు ముసునూరులో టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి దగుమాటి వెంకటకృష్ణారెడ్డిని, ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆదివారం కావలి నియోజకవర్గం ఎం.ఆర్.పి.ఎస్. నాయకులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రచార కమిటీ ఇన్‌ఛార్జిని అక్కిలగుంట ఏసు రత్నం, మాదిగ కో ఇన్‌ఛార్జ్‌లు ఏసుపొగు జయరాజు మాదిగ, కత్తి శివయ్య మాదిగ, మంద మహేష్ మాదిగ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కలిగిరి : మండలంలోని తూర్పు గుడ్లదొన, పరికోట, గ్రామాలలో ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు నందిపోగు వెంగళరావు మాదిగ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్‌డిఎ కూటమి అభ్యర్థుల గెలుపు కోసం ఎంఆర్‌పిఎస్ నేతలు ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు నియోజకవర్గ కో ఆర్డినేటర్ పందిటి అంబేద్కర్ మాదిగ, పాల్గొని వారు మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఎస్‌పి మండల అధ్యక్షులు బొర్రా వెంగళరావు మాదిగ, ఎంఎస్‌పి విజమూరు మండల ఇన్‌ఛార్జి గోచిపాతల ఆనంద్ రావు మాదిగ, ఎంఎస్‌పి మండల ఉపాధ్యక్షులు ఐమూరి సోలోమన్, గంగపట్ల నాగరాజు మాదిగ, డి.నాగరాజు, జి.హేమంత్, పి.బాలు తదితరులు పాల్గొన్నారు

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణంలో ఆదివారం ఎన్.డి.ఎ. కూటమి నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎం.ఎల్.ఎ. అభ్యర్థి కావ్యా కృష్ణారెడ్డిల ఆధ్వర్యంలో పట్టణంలో పలు వైసిపికి చెందిన కుటుంబాలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. 40వ వార్డుకు చెందిన చెందిన 40 వైసిపి కుటుంబాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి టిడిపిలో చేరారు.

కావలి పట్టణంలోని 36వ వార్డుకు చెందిన చెందిన 15 వైసిపి కుటుంబాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆదివారం కావలి టిడిపి కార్యాలయంలో 36వ వార్డు నాయకులు డాకా శ్రీనివాసులు రెడ్డి, కోట మాల్యాద్రి నాయుడు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో 36వ వార్డుకు చెందిన వైసిపి బూత్ కోర్ కమిటీ మెంబర్ పోకల శ్రీకాంత్, పోకల శ్రీనివాసులు, పోకల వెంకట రమణయ్య, కోవూరు వేణు, గంగిశెట్టి మాల్యాద్రి, బొమ్మా మధు, కోవూరు విజయ, పోకల రాము, పోకల సందీప్, తదితర 15 కుటుంబాల కాపులు వైసిపిని వీడి టిడిపిలో చేరారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని వారికి హామీనిచ్చారు.

తాళ్ళపాలెం పంచాయతీ జువ్వగుంటపాలెం నుండి భారీ ఎత్తున వైసిపి నాయకులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. కావలి టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అజ్జం బ్రాహ్మయ్య, అజ్జం వెంకటేశ్వర్లు, ఎం.శీనయ్య, ఎ.వంశీ, ఎం.సతీష్, కే.దినేష్, ఎన్.వెంకటేశ్వర్లు, పి.చిరంజీవి, ఎం.చరణ్, ఎం.కళ్యాణ్, ఎ.రమణయ్య, కే.భూషణ్, కమతం ప్రసాద్, స్థానిక నేతలు పాల్గొన్నారు.

దోపిడీ పాలన

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

వైసిపి ప్రభుత్వంలో దోపిడీలు అరాచకాలు కుంభకోణాలు జరిగాయని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కనకట్ల రఘురాం ముదిరాజ్ అన్నారు. టిడిపి ప్రచారంలో భాగంగా ఇందుకూరుపేట మండలంలోని మైపాడు గ్రామంలో ఆయన పర్యటించి గడపగడపకు తిరిగి కరపత్రాలు అందించి టిడిపి ప్రభుత్వం అందించే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా రఘురాం ముదిరాజ్ మాట్లాడుతూ చెత్త పై పొన్ను విధించిన చెత్త ప్రభుత్వం ఏదైనా ఉంది అంటే అది వైసీపీ ప్రభుత్వమే అని అన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గంపల అనిల్ ముదిరాజ్. సుబ్రహ్మణ్యం, కాలేశ, లేటి సులమయ్య, సంఘం మహేశ్వర్, కర్ణ రఘురామయ్య, రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

జావిద్ బాషాకు సన్మానం

ప్రజాశక్తి-కందుకూరు

2024 సంవత్సరంలో ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో కందుకూరు పట్టణ ప్రభుత్వ బాలుర పాఠశాలలో విద్యనభ్యసించిన షేక్ జావీద్ భాష 578 మార్కులు సాధించి కందుకూరు పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రథముడిగా నిలిచినందుకు ఆదివారం సాయంత్రం ఎండిఓ బాధ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎండిఓ అధ్యక్షులు షేక్ ముస్తఫా మాట్లాడుతూ జావిద్ భాష జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యా రంగంలో మునుముందు ఇంకా రాణించాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎండిఓ కార్యదర్శి సయ్యద్ రఫీ ఉద్దీన్, నెల్లూరు జిల్లా వక్ఫ్ బోర్డ్ సభ్యులు షేక్ సంధాని భాష ,మహమ్మద్ యూసుఫ్, షేక్ సలాం, షేక్ అసుదుల్లా తదితరులు పాల్గొని జావిద్ను ఆశీర్వదించారు.

వైసిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని ఖాదర్‌పూర్, కదిరినేని పల్లి, తిక్కవరం, పల్లవోలు గ్రామాలలో ఎంఆర్‌పిఎస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి మోతుకూరు మహేష్ మాదిగ, అంకయ్య, తిరుపతి రమణమ్మ, మందా నరేంద్ర కూటమి అభ్యర్థులు తరపున ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రం దివాళ తీసిందన్నారు. దళితులను చంపి డోర్ డెలివరీ చేస్తున్నారన్నారు. ప్రభుత్వంలో బడుగు బలహీన వర్గాల ప్రజలకు రక్షణ లేదన్నారు. కూటమి అభ్యర్థులు రామ నారాయణ రెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లను గెలిపించాలని కోరారు. అలాగే టిడిపి నాయకులు అరికట్ల జనార్దన్ నాయుడు, శాఖమూరి నారాయణ, అన్నవరపు శ్రీకాంత్ రెడ్డి, ఆధ్వర్యంలో ఖాదర్ పూర్‌లో టిడిపి నాయకులు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మే 13న జరుగనున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో, ఆనం రామనారాయణరెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలకు ఓటువేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో చిలకపాడు మాజీ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, గుర్రం నాగేశ్వర్ రావు, అన్నవరపు వెంకటేశ్వర్లు, శ్రీహరి రెడ్డి, తిరుపతి రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని సోమశిల గ్రామంలో ఆదివారం గ్రామ సచివాలయ కన్వీనర్ పోలిరెడ్డి ఆధ్వర్యంలో వైసిపి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మకూరు నియోజకవర్గం వైసిపి అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డి వచ్చే ఐదు సంవత్సరాల్లో చేయబోయే అభివృద్ధి పనుల గురించి ప్రజలకు వివరించి కరపత్రాలను అందజేశారు. ఆత్మకూరు నియోజకవర్గ వైసిపి అభ్యర్థి మేకపాటి విక్రమ్, ఎంపి అభ్యర్థి విజయసాయిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు గుండుబోయిన ఈశ్వరయ్య, గుండుబోయిన వెంకటరమణ, సిద్ధంరెడ్డి పెంచల్ రెడ్డి, గుండు బోయిన కిష్టయ్య, కాలేశా, వెంకటరమణ, గంగయ్య, జిలాని, రామిరెడ్డి, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు, మాజీ గ్రామ వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు రూరల్ మండల జెసిఎస్ కన్వీనర్ వల్లభనేని రాజేంద్ర నాయుడు ఆధ్వర్యంలో ఆదివారం ఆత్మకూరు రూరల్ మండలం, కరటంపాడు గ్రామ పంచాయతీలో గడప గడపకు తిరిగి ఆత్మకూరు నియోజకవర్గం వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డిని ఎంపి అభ్యర్థి వేణుంబాక విజయసాయి రెడ్డిని మెజార్టీతో గెలిపించాలని, ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి ప్రమీలమ్మ, బోయిల చిరువెళ్ల సర్పంచ్ బోలిగర్ల వెంకటేశ్వర్లు, కరాటంపాడు ఎంపిటిసి ఖాసీం, నాయకులు పాల్గొన్నారు.

అప్పారావుపాలెంలో వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థివిక్రమ్ రెడ్డి, ఎంపి అభ్యర్థి విజయసాయి రెడ్డికి మద్దతుగా ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాబోయే ఎన్నికల్లో ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాలని అందుకోసం ప్రతి ఒక్కరూ ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని స్థానిక వైసిపి నాయకులు హజరత్ నాయుడు, ప్రసాద్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సీతారామపురం : ఇచ్చిన మాట నిలబెట్టుకునే వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని ఉదయగిరి నియోజకవర్గం వైసిపి సీనియర్ నాయకుడు మాజీ జెడ్‌పిటిసి దుగ్గిరెడ్డి గురవారెడ్డి, రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్ పిసి అల్లూరు రాజులు పేర్కొన్నారు. ఆదివారం సీతారామ పురంలోని కురవ వీధిలో ప్రతి ఇంటికి తిరిగి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ మేనిఫెస్టోలో మరికొన్ని అదనంగా చేర్చిన పథకాల గురించి వివరిస్తూ వైసిపి ఎంపి అభ్యర్థి వేనంపాక విజయసాయిరెడ్డి, ఎంఎల్ఎ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డిలకు అత్యధిక మెజారిటీ వచ్చేలా ఓటు వేసి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి గా ఆదరించాలని ప్రజలను కోరారు.

ప్రజాశక్తి-కలిగిరి : మండల కేంద్రమైన కలిగిరి వైసిపి కార్యాలయంలో దళిత, క్రిస్టియన్ మైనారిటీ నాయకులు కలివెల ఎలీషా కుమార్ ఆధ్వర్యంలో పత్రికా సమావేశం నిర్వహించారు. అనంతరం వైఎస్ఆర్‌సిపి సోషల్ మీడియా కన్వీనర్ కె ఇర్మియా మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి సంక్షేమ ధ్యేయంగా అందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అది సాధ్యమన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కాటం రవీంద్ర రెడ్డి, కలిగిరి పంచాయతీ ఉప సర్పంచ్ పాలూరి కొండా రెడ్డి, వైసిపి సోషల్ మీడియా కన్వీనర్ యార్మీయా, యాలపల తిరుపాలు, పలువురు వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

పలుచోట్ల టిడిపిలో చేరికలు

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని సోమశిల మాజీ ఎంపిటిసి మునగపాటి సుబ్బరాజు సోమశిలకు ఎన్నికల ప్రచారానికి ఆత్మకూరు నియోజకవర్గం టిడిపి అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి విచ్చేసిన సందర్భంగా పార్టీలోకి ఆహ్వానించి కండువా కప్పార.. సోమశిల ప్రస్తుతం వలసల పర్వం ఇలాగే కొనసాగితే వైసిపికి భారీ నష్టం తప్పదు.

ప్రజాశక్తి-ఉదయగిరి : సినిమా హాల్ సెంటర్‌లో మండల నాయకులు గాజుల బాబు ఆధ్వర్యంలో మన్నేటి వెంకటరెడ్డి సారథ్యంలో ముస్లిముల 10 కుటుంబాలు మండల కన్వీనర్ బయన్న సారథ్యంలో మండలంలోని కృష్ణంపల్లి గ్రామానికి చెందిన బేరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సుమారు 50 కుటుంబాలు వైసిపిని వీడి ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ మాజీ ఎంఎల్ఎ కంభం విజయరామిరెడ్డి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చెంచల బాబు యాదవ్ మన్నేటి వెంకటరెడ్డి సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ కాకర్ల సురేష్ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోనికి ఆహ్వానించారు. మండల కన్వీనర్ బయన్న మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : ముస్లిం మైనార్టీలకు ప్రస్తుతం ప్రకటించిన మేనిఫెస్టో ప్రకారం 50 సంవత్సరాల పయసున్న ముస్లిం సోదరులకు పెన్షన్ ఇచ్చే విధంగా మేనిఫెస్టోలో పెట్టారని తదితర పథకాలను మైనార్టీలకు తెలుగుదేశం ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. ఈ సందర్భంగా పలు మండలాలకు చెందిన మైనార్టీ సోదరులు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ కొమ్మి లక్ష్మయ్య నాయుడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి దావా పెంచాలరావు, నియోజకవర్గ పరిశీలకులు కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, మహమ్మద్ ఇక్బాల్, ఆనం రంగమయూర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వెంకటరమణమ్మ, వైస్ చైర్మన్ సర్దార్, ఆనం కైవల్యా రెడ్డి, తదితరులున్నారు.

టిడిపి ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని కొత్తపల్లి వడ్డీపాలెం, మినగల్లు గ్రామాలలో ఆదివారం టిడిపి మండల అధ్యక్షురాలు మునగపాటి సునీత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 13వ తేదీ జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఆత్మకూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి, నెల్లూరు పార్లమెంటు టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె ప్రజలను కోరారు. కార్యక్రమంలో నాయకులు రాపూరు జనార్దన్ రెడ్డి, చల్లా నర్సారెడ్డి, చల్లా చంద్రశేఖర్ రెడ్డి, వెంకటరమణారెడ్డి, ఆత్మకూరు నియోజకవర్గ గౌడ సంఘం అధ్యక్షులు క్రోసూరు కామేశ్వరరావు, కార్యకర్తలు, బిఎల్ఎలు, అభిమానులు పాల్గొన్నారు.

ఉదయగిరిలో...

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : మండలంలోని పున్నూరు దళితవాడలో ఎస్సి నాయకులు కొండా వెంకయ్య పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి గ్రామస్తులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వేమిరెడ్డి దంపతుల విజయానికి కృషి చేయాలని పున్నూరు ప్రజలను కోరారు. సమస్యలన్నీ పరిష్కారం కావాలంటే ఎమ్మెల్యేగా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని, ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఎన్నికల అనంతరం వేమిరెడ్డి దంపతుల దృష్టికి తీసుకెళ్లి గ్రామంలోని సమస్యలని తీరుస్తామని హామీ ఇచ్చారు. ఏడుకొండలు, బ్రహ్మయ్య, మురళి, రాజేష్ , సురేంద్ర పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు మరింతగా అభివృద్ధి చేయడం కోసం ఎన్‌డిఎ బలపరిచిన ఆత్మకూరు ఎంఎల్ఎ అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి అను తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను గడపగడపకు తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పంట వీధి, చల్లా వీధి, పలు ప్రాంతాలలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆనం రంగమయూర్ రెడ్డి, ఆనం కైవల్యా రెడ్డి, టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పులి మీ శైలజ రెడ్డి, కాటంరెడ్డి రవీంద్రారెడ్డి, తాళ్లూరు గిరినాయుడు, చల్లా రవికుమార్ రెడ్డి, పిటికిటి వెంకటేశ్వర్లు నాయుడు, కుడుములు సుధాకర్ రెడ్డి, కరటంపాటి సుధాకర్ , సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కలిగిరి : కలిగిరి గ్రామ పంచాయతీలోని వెంకన్నపాలెం గ్రామంలో టిడిపి బలపరిచిన అభ్యర్థులు ఎంఎల్ఎ అభ్యర్థిగా కాగల సురేష్ ఎంపి అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఓటు వేసి గెలిపించాలని మండల కన్వీనర్ బుజ్జం వెంకట కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు చేరెడ్డి సుబ్బారెడ్డి, కలిగిరి టౌన్ అధ్యక్షులు జిర్రా అంకిరెడ్డి, ఉదయగిరి నియోజకవర్గ టిడిపి ఎస్‌సి సెల్ అధ్యక్షులు స్వర్ణ కొండయ్య, టిడిపి నాయకులు స్వర్ణ రమేష్, వంగళ్ళు శ్రీనివాసులు, యువత రోడ్డ మహేష్ స్వర్ణవిజన్య, రొడ్డ సతీష్, సల్మాన్ అశోక్ జాన్సన్ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : మండలంలోని ఆర్లపడియ, కృష్ణంపల్లి పంచాయతీల్లో విస్తృతంగా మాజీ ఎంఎల్ఎ కంభం విజయ రామిరెడ్డి టిడిపి రాష్ట్ర కార్యదర్శి మన్నేటి మండల కన్వీనర్ బయన్న ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా చేపట్టారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి తిరిగి టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను గురించి ప్రజలకు వివరించారు. ఉదయగిరి నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమని టిడిపి బలపరిచిన ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్‌ను, ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని మెజారిటీతో గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

ప్రజాశక్తి-జలదంకి : ఉదయగిరి నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ గెలుపే లక్ష్యంగా ఉదయగిరి నియోజకవర్గం రైతు విభాగ అధ్యక్షులు పూనూరు భాస్కర్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆదివారం మండలంలోని అన్నవరం, దాసరి అగ్రహారంలో ఉదయగిరి నియోజకవర్గం రైతు విభాగ అధ్యక్షులు పూనూరు భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో మేనిఫెస్టో కరపత్రాలను ఇంటింటికీ పంచుతూ ప్రచారాన్ని నిర్వహించారు. పూనూరు వెంకటరామిరెడ్డి, మందపల్లి మాల్యాద్రి, పూనూరు మహేంద్ర రెడ్డి, మాలకొండా రెడ్డి, వేల్పుల ధనుంజయ, శివ కోటయ్య, పూనూరుచిన్నారెడ్డి, చైతన్య కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

100 మంది రక్తదానం

ప్రజాశక్తి-కావలి

సేవియర్స్ వలంటరీ ఆర్గనైజేషన్ (టీం సేవియర్స్) సభ్యులు యువతలో సామాజిక బాధ్యతను పురికొల్పుతూ, రాష్ట్ర స్థాయిలో స్ఫూర్తిని నింపుతున్నారని ప్రముఖ వైద్యులు, రెడ్‌క్రాస్ రక్తకేంద్రం కన్వీనర్ డాక్టర్ బెజవాడ రవికుమార్ పేర్కొన్నారు. ఆదివారం టీం సేవియర్స్ రెడ్‌క్రాస్ రక్త కేంద్రంలో మెగారక్తదాన శిబిరం నిర్వహించారు. ఈరోజు సందర్భంగా డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ, వేసవి కారణంగా రక్తకేంద్రాలలో రక్తనిల్వలు అడగంటాయని, సకాలంలో రక్తం లభించక ప్రసవించే తల్లులు, తలస్సిమియా వ్యాధిగ్రస్తులైన బాలలు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ విషయం టీం సేవియర్స్‌కు తెలుపగా, కేవలం 4రోజుల వ్యవధిలో 100మందిని సమీకరించి రక్తదానం చేయించారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పేద రోగుల కోసం దాదాపు 60లక్షల రూపాయలు సామాజిక మధ్యమాల ద్వారా క్రౌడ్ ఫండింగ్ చేసిన ఘనత కూడా టీం సేవియర్స్‌కు ఉందని వివరించారు. టీం సేవియర్స్, అభయం లాంటి స్వచ్ఛంద సంస్థలు కావలి పట్టణానికి గర్వకారణమని డాక్టర్ రవి కుమార్ పేర్కొన్నారు. ఈ శిబిరంలో 53వ సారి రక్తదాం చేసిన ప్రయివేట్ ఉపాధ్యాయుడు బొడ్డు మాల్యాద్రి, 30వ సారి రక్తదానం చేసిన ఆర్‌టిసి మెకానిక్ జె శ్రీనివాసులు రెడ్డి లను అయన అభినందించారు. కార్యక్రమంలో కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ డి.రవిప్రకాష్, టీం సేవియర్స్ అధ్యక్షులు నల్లిపోగు ప్రణీత్, రెడ్‌క్రాస్ యోగ కేంద్రం కన్వీనర్ కె.హరినారపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న వైసిపి నాయకులు

పలుచోట్ల వైసిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి - లింగసముద్రం

కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బుర్ర మధుసూదన్ యాదవ్ గెలుపు కోసం లింగసముద్రం మండలం లింగసముద్రం పంచాయతీలోనీ బలిజపాలెం, రామకష్టాపురం గ్రామంలో ఆదివారం ప్రచారం చేశారు.ఇంటింటికి తిరుగుతూ ఫ్యాన్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు ముద్రలను వేసి కందుకూరు నియోజకవర్గ అభ్యర్థి బుర్ర మధుసూదన్ యాదవ్ ని,నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి విజయసాయి రెడ్డి ని గెలిపించాలని కోరుతున్న ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పిచ్చపాటి తిరుపతిరెడ్డి స్థానిక సర్పంచ్ పులి పెద్ద రాఘవులు సచివాలయం కన్వీనర్ మట్టే మాల్యాద్రి, మాచేపల్లి మాల్యాద్రి.మైల కేశవరావు,ఉమ్మడిశెట్టి సుబ్బారావు,బట్టర్ శెట్టి రాఘవ నాయుడు,పెన్నా శ్రీను,సంగా కష్ణయ్య,ఉండేల ఆదినారాయణ రెడ్డి,పంగా రామకష్టారెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-నెల్లూరు

కేంద్రం అవలంభించబోతున్న యుసిసి చట్టానికి వ్యతిరేకమని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నెల్లూరు సభలో ప్రకటించడం హర్షనీయమనీ,

రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మళ్లీ ముఖ్య మంత్రిగా జగన్మోహన్ రెడ్డి ని చేసుకోవడం మనం దరి బాధ్యత అని ఆ పార్టీ ముస్లిం మైనార్టీ నాయ కుడు హయత్ భాబా పేర్కొన్నారు. ఆదివారంనగరంలోని మాగుంట లేఔట్ లో వైసీపీ జిల్లా కార్యాలయంలో మైనార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ ప్రాంతీయ పార్టీ ఇవ్వని గౌరవం వైసిపి ముస్లింలకు ఇచ్చిందన్నారు. కుల మత రాజకీయం చూడ కుండా అందరికీ సంక్షేమం అందించిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు.ముస్లిం మైనార్టీలపై పాపాలు చేసే బిజెపితో తెలుగుదేశం పార్టీ జతకట్టిందన్నారు.కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు , ఇస్మాయిల్ ఖాదిరి తదితరులు పాల్గొన్నారు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

సర్వేపల్లి నియోజకవర్గం మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆ ధ్వర్యంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని వైసీపీ మండల కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని మల్లికార్జునపు రం గ్రామ పంచాయతీలో ఎన్నికల ప్రచారం జరిగింది. స్థానిక ఎంపీటీసీ బల్లి చంద్రశేఖర్ పర్యవేక్షణలో జరిగిన ఈ ప్రచారంలో ఎంపీపీ స్వర్ణలత తదితరులు పాల్గొన్నా రు. ఈ సందర్భంగా శంకరయ్య గౌడ్ మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో కూడా మంత్రి గోవర్ధన్ రెడ్డి నియోజకవ ర్గ ప్రజలకు కొండంత అండగా నిలిచారాని తెలి పారు. ఎంపీపీ స్వర్ణలత మాట్లాడుతూ రాష్ట్రంలో పేద, బడుగు, బల హీన వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పాలన సాగిందన్నారు.

ఓటింగ్ శాతం పెంచడమే లక్ష్యం

ప్రజాశక్తి -నెల్లూరు

జిల్లాలో ఓటర్లలో చైతన్యం తీసుకొచ్చి ఓటింగ్ శాతం పెంచడమే ప్రధాన లక్ష్యంగా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్ పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా ఓటుహక్కు వినియోగంపై అవగాహన కల్పించేలా ప్రచార రథాలను కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలోని 8 నియోజక వర్గాల్లో గతంలో తక్కువ ఓటింగ్ శాతం నమోదైన ప్రాంతాల్లో ఈ ప్రచార రథాల ద్వారా ఓటుహక్కు ఆవశ్యకత, వినియోగంపై అవగాహన కల్పించను న్నట్లు చెప్పారు. ఈనెల 12వ తేదీ వరకు అన్ని నియోజ కవర్గాల్లో ఈ ప్రచారరథాలు ముమ్మర ప్రచారం చేస్తాయన్నారు.ఈనెల 13న జరిగే పోలింగ్ లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రతి వాహనంలో ఒక ఎల్ఈడి స్క్రీను ద్వారా ఓటింగ్ తేదీ మే 13, దివ్యాంగులకు రవాణా, వీల్‌చైర్ సంకేత భాష మొదల్కెన సౌకర్యాల కల్పన, ఓటు వినియోగం ప్రాధాన్యతపై అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. అనంతరం ఆర్టీసీ బస్టాండు ఆవరణలో ఓటరును చైతన్యపరిచేలా మస్కట్, బెలూన్‌ను ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారులు బాపిరెడ్డి, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

వడ్లపూడిలో సోమిరెడ్డి ప్రచారం

ప్రజాశక్తి-మనుబోలు:

మండలంలోని గొల్లపూడి గ్రామంలో సోమిరెడ్డికు జననీరాజనం పలికారు. ఆదివారం వడ్లపూడి పంచాయతీ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ నేత రఘురామ నాయుడు, సుమన్ ఆధ్వర్యంలో మేళ తాళాలు బాణా సంచా పూలవర్షంతో ఆయనకు అపూర్వ స్వాగతం పలికారు. వడ్లపూడి గ్రామం పసుపు మయంగా మారింది. సోమిరెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు హోరెత్తాయి. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ

ప్రచారంలో సోమిరెడ్డి

రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డిని సర్వేపల్లిలో కాకాణిని ఓడించాలని పిలుపునిచ్చారు. అరాచకాలు అక్రమ కేసుల నుంచి బయట పడాలంటే వైసిపిని ఇంటికి పంపాలని సూచించారు. ఐదేళ్ల పాటు రాష్ట్రాన్ని ఇష్టానుసారంగా దోచుకున్నారని విమర్శించారు. ఐదేళ్లపాటు సర్వేపల్లి లో కాకాణి అండ్ బ్యాచ్ ఇష్టానుసారంగా గ్రావెల్, మట్టి దోచుకున్నారని విమర్శించారు. ఎంత డబ్బులు ఇచ్చినా తీసుకొని ఓటు సైకిల్ గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు. ముఖ్యంగా బండేపల్లి కాలువ పనులు పూర్తి చేసి ఓట్లు అడుగుతానని చెప్పి మరలా మనుబోలు మండలంలో ఓట్లు కాకాణి అడగటానికి వస్తున్నారని విమర్శించారు. తాను అధికారంలోకి వచ్చిన వెంటనే బండేపల్లి కాలువ పనులు పూర్తి చేస్తానని ఇచ్చారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ రామకృష్ణారెడ్డి, సర్పంచి రమాదేవి, మధు నాయుడు, సుమన్ నాయుడు, బి ప్రసాద్, పొట్టేళ్ల ప్రసాద్, పెద్ద ఎత్తున టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగన్ తోనే సంక్షేమం..

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

దేశంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు ఇంటింటికి అందించిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని నగర మేయర్ స్రవంతి జయవర్ధన్ పేర్కొన్నారు.నెల్లూరు రూరల్ నియోజకవర్గ కాకుపల్లి గ్రామం లోని నందమూరి నగర్ గిరిజన కాలనీ లో స్థానిక వైఎస్

ప్రచారం చేస్తున్న మేయర్ స్రవంతి

ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆదివారం ఆమెఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.ప్రతి గడపలో ప్రచారానికి వెల్తుంటే మాకంటే ముందు ప్రజలు మా ఓటు ఫ్యాన్ గుర్తుకే అంటుంటే చాలా సంతోషంగా ఉందన్నారు.ప్రతి గడపలో సంక్షేమ పథకాలు పొందిన వారు ఉన్నారన్నారు. వాలంటీర్ల సేవలు కొనసాగాలంటే మళ్లీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే గా ఆదాల ప్రభాకర్ రెడ్డిని, నెల్లూరు పార్లమెంటు సభ్యుడిగా వేణుంబాక విజయసాయిరెడ్డిని గెలిపించు కోవాలని తెలిపారు.

ప్రత్యేక హోదాను నీరు గార్చింది బిజెపి, టిడిపి, వైసిపిలే

అభివాదం చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-కోవూరు

స్వార్థరాజకీయాల కోసం ఏపీకి రావాల్సిన ప్రత్యేక హోదా అంశంలో బీజేపీ, టీడీపీ, వైసిపి లు నీరుగార్చాయని పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిలా అన్నారు.కోవూరు పట్టణంకు ఆదివారం ఆమె రోడ్డుషో సభలో ఆమె మాటాడారు. మూడు పార్టీలు స్వార్థప్రయోజనాల కోసం ఏపీ ప్రజలకు రావాల్సిన ప్రత్యేక హోదాలో అలసత్వం చేయడంతో ఎన్నో రాయి తీలను కోల్పోయారన్నారు.కాంగ్రెస్ కు పూర్వ వైభవం వస్తుందన్నారు. పార్లమెంటు అభ్యర్థి కొప్పోలు రాజు మాట్లాడుతూ తాను నెల్లూరు జిల్లా కలెక్టర్ గా 30ఏళ్ల క్రితం పనిచేశానన్నారు. సారాయి ఉద్యమం విజయవంతం చేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో ఉపాధి హామీ పథకాలను పారదర్శకంగా అమలు చేశామన్నారు ఆనాడు కాంగ్రెస్ పార్టీ విభజన చట్టంలో హామీలు ఇచ్చింటే దీనిని ఈ టీడీపీ,వైసిపి ప్రభుత్వాలు సాధించుకోలేక పోయాయని తెలిపారు. ఏపీ కి అన్యాయం జరిగిందన్నారు. న్యాయం జరగాలంటే ఏపీలో షర్మిల నాయకత్వం లో కాంగ్రెస్ ను గెలిపించాలన్నారు. కోవూరు అభ్యర్థి నారపరెడ్డికిరణ్, కుమార్ రెడ్డిని గెలిపించాలని అదేవిదంగా ఎంపీ గా తనకు ఓట్లు వేసి గెలిపించాలన్నారు. గ్రావిల్, ఇసుకు, మద్యం మాఫియాకు జగన్ ప్రభుత్వం ఆజ్యం పోసిందన్నారు. షర్మిల రాకతో కాంగ్రెస్ లో ఒక ఊపు వచ్చిందన్నారు. తెలంగాణ, కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు. ఏపీ లో కూడా కాంగ్రెస్ జెండా ఎగురు వేస్తామని చెప్పారు.కాంగ్రెస్ విడుదల చేసిన మేని పెస్టో మెరు గైన ఫలాలు ఇచ్చేందుకు శ్రీకారం చుట్టిందన్నారు. తనను, ఎంపీ అభ్యర్థి గా రాజులను గెలిపించాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జొన్నలగడ్డ వెంకమరాజు మాట్లాడుతూ, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కోవూరులో ఉన్న చక్కర కర్మాగారాన్ని పునరుద్ధరణ చెయొచ్చన్నారు. కర్షకులకు, కార్మికులకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ ను గెలిపించాలన్నారు. సిపిఎం నాయకులు గండవరపు శేషయ్య, తుళ్లూరు గోపాలయ్య, కాంగ్రెస్ నాయకులు నట్రంబాకం మోహన్, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఇంటూరి నాగేశ్వరరావు

పలుచోట్ల టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి - లింగసముద్రం

లింగసముద్రం మండలంలో ఇంటూరి నాగేశ్వరరావు ఎన్నికల ప్రచారం ప్రజాభిమానంలో హోరెత్తుతోంది. ఎక్కడికి వెళ్లినా, ఊరు వాడా ఏకమై ఆయనకు బ్రహ్మరథం పడుతున్నారు. లింగసముద్రం మండలంలోని చినపవని, అన్నెబోయినపల్లి, పెదపవని, మేదరమెట్ల పాలెం, గ్రామాల్లో ఆయన ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి చోటా ఆయన పూల వర్షంలో తడిసిపోతున్నారు. మాజీ ఎమ్మెల్యే, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ దివి శివరాం, మండల పార్టీ అధ్యక్షుడు వేముల గోపాలరావు, పార్టీ సీనియర్ నేతలు ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర అభివద్ధిని కోరుకునే వాళ్లంతా ఈసారి ఎన్డీఏ కూటమికి మద్దతు ఇవ్వాలని కోరారు..

ప్రజాశక్తి,మనుబోలు

మండలంలోని బండేపల్లి గ్రామం నుండి వైసిపిని విడి మాజీ మంత్రివర్యులు సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో 14 కుటుంబాలు టిడిపిలో చేరారు. వీరికి సోమిరెడ్డి పార్టీ కండువాలు కప్పి టిడిపిలోకి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో ఉడత రాజగోపాల్, ఉడుత రాజేంద్ర, ఉడత మురళి, కొడతా రవి, మేకల నాగరాజు, నోసిన అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు

మండలంలోని పోతిరెడ్డి పాలెం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో 50 కుటుంబాలు వైసీపీని వీడి కోవూరు నియోజకవర్గ వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ప్రశాంతి రెడ్డి వారిని సాదరంగా టిడిపిలోకి ఆహ్వానించారు. కొత్త పాట తేడా లేకుండా పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ ఇచ్చేందుకు తీర్చేందుకు టిడిపి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. టిడిపిలోనూతనంగా చేరిన నాయకులు కార్యకర్తలు మాట్లాడుతూ నెల్లూరు పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు నియోజకవర్గ ఎన్డీఏ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిల శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ యద్దల పూడి నాగరాజు, మాజీ సర్పంచి అంగిరేకుల కృష్ణ ప్రసాద్, జీవి నాగరాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి,వెంకటాచలం

వేదయపాలెం లో ఉన్న సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కార్యాలయంలో ఆదివారం మండలంలోని ఎగువమిట్ట, కంతేపల్లి గ్రామాల నుండి వైసిపి నాయకులు కార్యకర్తలతో సహా 45 కుటుంబాలకు వైసిపిని విడి సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. వీరందరికీ ఆయన పార్టీ కండువాలు కప్పి టిడిపిలోకి సాదరంగా ఆహ్వానించారు. టిడిపిలో చేరిన వారితో ఎగువ మిట్ట ఉప సర్పంచ్ నెల్లూరు కష్ణయ్య, వార్డు సభ్యుడు, కోమరి శ్రీనివాసులు, వాలంటీర్లు నాసిన మహేష్ వినయ్ బాలాజీ ప్రశాంత్ ఉన్నారు.

వైసిపి అరాచక పాలనకు చరమగీతం పాడండి

ప్రజాశక్తి,మనుబోలు

రాష్ట్రంలో వైసీపీ అరాచక పాలనకు చరమగీతం పాడాలని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కోడలు శతి రెడ్డి అన్నారు. మండలంలోని కొలనుకుదురు గ్రామంలో ఆదివారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ తన మామకు ఓటు వేసి గెలిపించాలన్నారు. సర్వేపల్లి నియోజకవర్గం లో టిడిపికి ఆదరణ పెరిగింద న్నారు. తమ పార్టీ సిద్ధాంతాల పట్ల ఆకర్షితులై,వైసీపీ అరాచక పాలన చూసి విసుగెత్తి వైసిపి నాయకులు కార్యకర్తలు భారీగా తమ పార్టీలో చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో ఎ నిఖిల్ రెడ్డి కసిరెడ్డి సునీల్ రెడ్డి బత్తల సునీల్ రెడ్డి సురేష్ రెడ్డి ఏకుల సురేష్ తదితరులు ఉన్నారు.

కార్ల్‌మార్క్స్ జయంతి

ప్రజాశక్తి-కావలి రూరల్

కమ్యూనిజం కార్మిక సమసమాజ నిర్మాణం రూపశిల్పి కార్ల్‌మార్క్స్ 206వ జయంతి సందర్భంగా పట్టణంలో సిపిఐ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మార్క్స్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక వర్గానికి వెలుగు చూపిన మార్క్స్ సిద్ధాంతానికి చాలా ప్రాధాన్యత ఉందని మార్క్స్ ఆశయ సాధనను కొనసాగించాలని కోరారు. కార్యక్రమనికి ఎపి వ్యకాసం జిల్లా అధ్యక్షులు దమ్ము దర్గాబాబు, ఎపి రైతుసంఘం జిల్లా నాయకులు బలిజేపల్లి వేంకటేశ్వర్లు, సిపిఐ నియోజక వర్గ కార్యదర్శి కొప్పర్తి నాగరాజు, సిపిఐ నాయకులు కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం నిర్వహిస్తున్న బుర్రా మధుసూదన్‌యాదవ్

'బుర్రా' ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి - ఉలవపాడు

మండల కేంద్రమైన ఉలవపాడులో ఆదివారం కందుకూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పంచాయతీలోని అంబేద్కర్ నగర్, వడ్డీ పాలెం, ఒరిగచేను సంఘం ప్రాంతాల్లో ఇంటింటికి తిరిగి జరగబోయే ఎన్నికలలో నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి విజయసాయిరెడ్డి, కందుకూరు నియోజకవర్గం బుర్ర మధుసూదన్ యాదవ్‌కు తమ పవిత్రమైన ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు.

ప్రభుత్వ కళాశాలలు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-కావలి : కావలిలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ – డిగ్రీ కాలేజీలు ఏర్పాటు చేయాలని కావలి విద్యారంగ హక్కుల సాధన కమిటీ కన్వీనర్ లొకిరెడ్డి శ్యామల డిమాండ్ చేశారు. ఆదివారం కావలి పట్టణంలో విద్యారంగ సమస్యలపై కృషి చేయాలన్న దృక్పథంతో కన్వీనర్ గాలోకిరెడ్డి శ్యామల (జిల్లా మహిళా నాయకులు), బి.శ్రీనివాసరావు (మున్సిపల్ ఉన్నత పాఠశాల రిటైర్డ్ హెడ్మాస్టర్), పిఐ జాఫర్ ఖాన్ (మున్సిపల్ హైస్కూల్ రిటైర్డ్.హెడ్మాస్టర్), కె.సుబ్బారావు (మున్సిపల్ హైస్కూల్ రిటైర్డ్ హెడ్మాస్టర్) తదితరులతో కావలి విద్యారంగ హక్కుల సాధన కమిటీ ఏర్పడింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దాదాపు 1,50,000 మంది జనాభా కలిగిన గ్రేడ్ వన్ మున్సిపాలిటీ అయిన కావలి పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ– డిగ్రీ కాలేజీలు లేకపోవడం దురదృష్టకరమన్నారు. కావలిలో ప్రభుత్వ కళాశాలలు లేనందున వీరు అనేకమంది ఇంటర్ – డిగ్రీ విద్యకు దూరం కాబోతున్నారని తెలిపారు. పాలకుల విద్య ప్రయివేటీకరణ విధానాల వల్ల ఇంటర్ – డిగ్రీ విద్యకు అయ్యే ఖర్చు పేద, మధ్యతరగతి వర్గాలు భరించలేనంతగా మారి, ఉన్న కొద్దిపాటి ఆస్తులు తాకట్టు పెట్టుకోవాల్సిన, అమ్ముకోవాల్సిన పరిస్థితికి నెట్టబడుతున్నారన్నారు. తమ డిమాండ్ల సాధన కోసం జరిగే కృషిలో అన్ని సెక్షన్ల ప్రజలు, విద్యార్థులు, ప్రజాతంత్ర వాదులు, విద్యావంతులు, పాల్పంచుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

'కోవూరు'ను అభివృద్ధి చేస్తా..

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే అభివృద్ధి సంక్షేమం జంట గుర్రాల పరిగెడుతాయని ఎన్‌డిఎ కూటమి ఎంఎల్ఎ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. ఇందుకూరుపేట మండలంలోని కొరుటూరు, నరసాపురం గ్రామలలో ప్రశాంతి రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇరు గ్రామస్తులు గజమాలతో ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ఆరుసార్లు ఎమ్మెల్యేగా చేసిన వైసిపి ఎంఎల్ఎ కొరుటూరు నుంచి మైపాడుకు రోడ్డు వేయించలేని దుస్థితిలో ఉన్నాడని తెలిపారు. ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు. మండల అధ్యక్షులు రావిళ్ళ వీరేందర్ నాయుడు, నెల్లూరు పార్లమెంటరీ కార్యనిర్వహక కార్యదర్శి చెంచుకిషోర్ బాబు, అమర్నాథ్ రెడ్డి, బట్టేపాటి సురేష్ నాయుడు, తదితరులున్నారు.

అసత్య ఆరోపణలు సరికావు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ (చేజర్ల)

ప్రతిపక్ష పార్టీ నాయకుడు విమర్శించేందుకు ఏమి లేక గ్రామానికి వెళ్లినా తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రచారాలు నిర్వహిస్తుంటే బెదిరింపు రాజకీయాలు చేస్తున్నారని, అయితే ప్రస్తుతం రాజకీయాలు మారిపోయాయని, ప్రజలే స్వంతంగా నిర్ణయం తీసుకుని సంక్షేమాన్ని అందించిన వారి వెంటే నడుస్తున్నారని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం చేజర్ల మండలం నాగులవెలటూరు గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ముమ్మరంగా పర్యటించిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి గ్రామానికి గత ఐదు సంవత్సరాల కాలంలో చేపట్టిన అభివృద్ధిని వివరిస్తూ రానున్న రోజుల్లో అందచేయనున్న సంక్షేమాన్ని తెలియచేశారు. అనంతరం మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మేకపాటి మాట్లాడుతూ నాగులవెలటూరు గ్రామానికి రూ.16కోట్లతో సంక్షేమాభివృద్ధిని అందచేయడం జరిగిందని, కులమత రాజకీయాలకు అతీతంగా జగనన్న ప్రభుత్వం సంక్షేమాన్ని అందచేసిందని, ఈ గ్రామంలో ప్రజలు కోరిన విధంగా అభివృద్ధి పనులను చేసి చూపిస్తామన్నారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం ఎంవిఆర్ ఆమోద్ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని, 90 రోజుల్లో ప్రజల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ప్రతిపక్ష పార్టీ అభ్యర్థి ఆనం రామానారాయణరెడ్డి తమ పార్టీ నాయకులపై వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని, దివంగత మంత్రి గౌతమ్ రెడ్డి జెడ్‌పిటిసి పీర్ల పార్థసారధికి ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని, ఆయనను జెడ్‌పిటిసిగా నిలబెట్టారని, అలాంటి వ్యక్తి రంగును విమర్శ చేయడం సరికాదన్నారు. 10 సంవత్సరాలు ఆత్మకూరుకు ప్రాతినిధ్యం వహించిన మీరు ఏం చేశారో ప్రజలకు వివరిస్తే బాగుంటుందని, ఇలా వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదన్నారు. విమర్శలు చేయాలనుకుంటే తాను శాసనసభ్యునిగా ఎన్నికై 18 నెలల కాలంలో చేపట్టిన అభివృద్ధి పనులపై చేయాలని, రూ.60 కోట్ల అభివృద్ధి పనులను అందచేయడం జరిగిందని, దాని గురించి మాట్లాడాలని, ఎడిఎఫ్ ద్వారా ఆత్మకూరు నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి పనులపై మాట్లాడాలని, ఇలా మాట్లాడకుంటే వ్యక్తిగత విమర్శలు, బెదిరింపు రాజకీయాలు, ప్రలోభాలకు గురిచేస్తూ పాతతరం రాజకీయాలు చేయవద్దని, ప్రజల్లో వచ్చిన మార్పుతో ప్రతి ఒక్కరికి తప్పక సమాధానం చెబుతారని, గతంలో ఇచ్చిన ఓట్ల కంటే మళ్లీ తక్కువగా ఇచ్చి సాగనంపుతారని గుర్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు తూమాటి విజయభాస్కర్ రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ బాలగంగాధర్ రెడ్డి, వైస్ ఎంపిపి వేలూరు తిరుపతి నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి బాలిరెడ్డి సుధాకర్ రెడ్డి, మురళీ కృష్ణ యాదవ్, మండలంలోని పలు గ్రామాల నాయకులు, సర్పంచులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి

ఉద్యోగస్తులు పోస్టల్ బ్యాలెట్‌ను ఉపయోగించుకోవాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికల విధుల్లో ఉండే ప్రభుత్వ ఉద్యోగులందరూ ఉదయగిరి నియోజక వర్గం స్థానిక జూనియర్ కాలేజీలో ఏర్పాటు చేసిన ఫెసిటిలైజేషన్ సెంటర్లలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటుహక్కు వినియోగించుకోవాలని ఉమ్మడి ఎంఎల్ఎ అభ్యర్థి కాకర్ల సురేష్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సరళిని ఆయన పరిశీలించి మాట్లాడారు. 5వతేదీ నుండి 7వతేదీ వరకు ఉదయం7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు సర్వీస్ ఓటర్లు ఈ సెంటర్లల్లో పోస్టల్ బ్యాలెట్‌ల ద్వారా అసెంబ్లీ, పార్లమెంటుకు తమ ఓటుహక్కు వినియోగించుకోవచ్చన్నారు. ఎనిమిది మండలాల టిడిపి మండల కన్వీనర్లు పోలింగ్ బూత్ వెలుపల ఉంటారని, ఎలాంటి ఇబ్బందులు ఉన్న వారికి వెంటనే తెలియజేయాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ కంభం విజయరామిరెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చెంచలబాబు యాదవ్, రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి మండల కన్వీనర్లు బయన్న, మధు మోహన్ రెడ్డి, రఘునాథ రెడ్డి, కప్ప ప్రభాకర్, చంద్రా మధు సూదన్ రావు, వెంకట కృష్ణారెడ్డి, ఎం ఓంకారం పాల్గొన్నారు.

100 కుటుంబాలు చేరిక

ప్రజాశక్తి-జలదంకి : కాకర్ల సునీల్ ఆధ్వర్యంలో మండల టిడిపి కన్వీనర్ పులిగుంట మదుమోహన్‌రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వంటేరు మాట్లాడుతూ గతంలో దశరద రామిరెడ్డి, మహదేవరెడ్డిలు ఉన్నప్పుడు టిడిపి పటిష్టంగా ఉండేదని అయితే ఈమధ్య కాలంలో అనివార్య కారణాలతో గత కొన్ని సంవత్సరాలుగా పార్టీ బలహీన పడిరదన్నారు. కాబట్టి రానున్న ఎన్నికల్లో అందరు సమిష్టిగా కృషిచేసి పార్టీని బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అలాగే టిడిపి సీనియర్ నాయకులు చేవూరి జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో గెలిచేది అధికారం చేపట్టేది తెలుగుదేశం పార్టీ అన్నారు. ఉదయగిరి నియోజకవర్గం గడిచిన ఐదునెలల క్రితం వరకు మేకపాటి రాజగోపాల్‌రెడ్డి అనే వ్యక్తి ఉన్నాడని నియోజకవర్గంలో చాలామందికి తెలియదని వంటేరు వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. అటువంటి వ్యక్తి ఎమ్మెల్యేగా పోటీచేసి గెలుపొందితే వారు ఎన్నికలు అయిపోతే వారు ప్రజలకు ఏమి సేవ చేస్తారన్నారు. నియోజకవర్గంలో ఎన్ని మండలాలు ఉన్నాయి. ఎన్ని పంచాయితీలు ఉన్నాయి, ఎంత మంది ఓటర్లు ఉన్నారనేది సరిగా తెలియని మేకపాటి కుటుంబం ప్రజలకు ఏమిసేవ చేస్తుందన్నారు. బెంగుళూరులో ఉంటారే తప్ప నియోజకవర్గంలో ఉండే పరిస్థితి లేదన్నారు. సేవా తత్పరులు చారిటబుల్ ట్రస్టు ద్వారా సేవ కార్యక్రమాలు నిర్వహించిన ఉదయగిరి నియోజకవర్గ కాకర్ల సురేష్‌ను ఎంఎల్ఎగా గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. కార్యక్రమంలో గ్రంథి రాజగోపాల్ గుప్తా, తిరుమలరెడ్డి, సురే తిరుపాల్‌రెడ్డి, ఎంపిటిసి సభ్యులు కుట్టుబోయిన మాదవరావు తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ఓటును వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-కావలి

భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పోలింగ్ విధులు కేటాయించబడిన ప్రభుత్వ ఉద్యోగులందరూ పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటుహక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరినారాయణన్ పిలుపునిచ్చారు. ఆదివారం కావలిలోని జిల్లా పరిషత్ హైస్కూలులో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను కలెక్టర్ పరిశీలించారు. ఓటింగ్ సరళిని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 8 అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో పోలింగ్ విధులకు హాజరయ్యే ప్రతిఒక్క ఉద్యోగి తమకు కేటాయించిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో విధిగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. ఈనెల 8వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌కు అవకాశం ఉందని, ఇంకా ఎవరైనా ఎలక్షన్ డ్యూటీ ఆర్డర్ కాపీ ఉండి ఫారం–12 ఇవ్వకుండా వుండి, ఇప్పుడు ఇస్తున్నారని, వారికి కూడా ఓటుహక్కు వినియోగించుకునేందుకు అవకాశం కల్పించనున్నట్లు చెప్పారు. ఉద్యోగులందరూ ఓటుహక్కును తప్పకుండా వినియోగించుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

ఓటు హక్కు వినియోగించుకుంటున్న దృశ్యం

ఇంటి వద్ద ఓటు ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

2024 సార్వత్రిక ఎన్నికల్లో భారత ఎన్నికల సంఘం ప్రవేశపెట్టిన 'ఇంటి వద్ద ఓటు' ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. కావలిలో ఓ వయోవృద్ధురాలు తన ఇంటిలో ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఈ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. మైక్రో అబ్జర్వర్, పోలింగ్ అధికారుల సమక్షంలో వృద్ధురాలు ఓటుహక్కును వినియోగించుకున్నారు.

చైతన్యవంతులు కావాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

మెట్టప్రాంత అభివృద్ధికి యువత మేధావులు చైతన్యవంతులు కావాలని ఇండిపెండెంట్ ఎంఎల్ఎ అభ్యర్థి చెరుకూరి వేణుగోపాల్ నాని పేర్కొన్నారు. ఆదివారం వింజమూరు మండలం పలు పంచాయతీలో ఆయన ఇంటింటా విస్తృత పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భావితరాల భవిష్యత్తును నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఉంటున్న మహిళలు యువత మేధావులు గుర్తించి 13న జరిగే ఎన్నికల్లో ఉదయగిరి ప్రాంత అభివృద్ధిని మన ప్రాంత వ్యవసాయం విద్య వైద్యం వలసలు నిరుద్యోగ నిర్మూలన అనేక రంగాల ఫ్యాక్టరీలు నెలకొల్పుటకు ముందుకొచ్చే తనలాంటి యువతకు ఒకసారి అవకాశం ఇవ్వాలన్నారు. గతంలో కూడా ఇండిపెండెంట్ అభ్యర్థులకు నియోజకవర్గ ప్రజలు అవకాశం ఇచ్చారని అలాగే ఈసారి తనను కూడా ఆదరించి ఒకసారి అవకాశం ఇవ్వాలని ఓటర్లను ఆయన అభ్యర్థించారు. అనంతరం ఇంటింటా తమ గుర్తు రైతు గుర్తని ఈవిఎం మిషన్‌లో 8వ మెంబర్‌గా రైతు గుర్తు ఉంటుందని ప్రతి ఒక్కరూ ఎనిమిదో నెంబర్‌కు తమ అమూల్యమైన ఓటు నాకు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. హరి, మహేష్ మణి, మదన్ పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మేజర్ పంచాయతీ అంబేద్కర్ విగ్రహం వద్ద బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.స్పర్జన్ రాజు, గౌరవ అధ్యక్షులు నూకసాని.శ్రీనివాసులు యాదవ్ అధ్వర్యంలో ఆదివారం చలివేంద్ర ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ప్రభుత్వ వైద్యులు కే.చంద్రశేఖర్, ఆర్ఎంపిలు ఆనందసాగర్, చలపతి రావు ముఖ్య అతిథిగా హాజరైన తొలి వారం రోజులు మజ్జిగ, తాగునీటి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు నూకసాని శ్రీనివాసులు మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున బోగోల్ బజార్ సెంటర్‌కు వచ్చే వారి దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాన్ని ప్రారంభించామని తెలిపారు. కార్యక్రమంలో వైస్‌ప్రెసిడెంట్ ఎఫ్ఎ రాజు, సెక్రటరీ జీలానీభాషా, కోశాధికారి పి.జీవన్‌కుమార్, సీనియర్ వాకర్ అసోసియేషన్ సభ్యులు పుల్లయ్య, సిహెచ్ గోపికృష్ణ, సత్యనారాయణ, ఎం.శ్రీనివాసులు, ఆర్.శ్యామ్ సుధాకర్, వైవిపి రెడ్డి, బి.రవిచంద్ర, మస్తాన్ నాయుడు తదితరులున్నారు.